17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 20 ఏప్రిల్ 2024 | పేజీలు 15

## ప్రజలను పీక్కుతింటున్న జలగ జగన్

### కేవలం దోపిడీ చేయడమే జగన్‌కు తెలుసు

- ప్రపంచమంతా కియా కార్లు తిరుగుతున్నాయంటే తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అయింది
- ఇరిగేషన్ ప్రాజెక్టులకు టిడిపితోనే పెద్దపీట
- జీడిపల్లి ప్రాజెక్టు భైరవానితిప్ప ప్రాజెక్టు టిడిపి హయాంలోనే
- తాగునీరు సాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకోని సీఎం జగన్ మనకు అవసరమా?

మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

ప్రజలను పీక్కు తింటున్న జలగ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



04

## ఐదేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఏంటి?

- శివారు కాలనీల్లో ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయి
- ప్రజలంతా 13వ తేది కోసం ఎదురు చూస్తున్నారు
- సైకో పాలనను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారు
- ప్రచారంలో అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు

### చంద్రబాబునాయుడు కాలనీలో దగ్గుపాటికి జననీరాజనం

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్



ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి నియోజకవర్గానికి చేసిందేమి లేదని అనంతపురం టీడీపీ అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా చంద్రబాబు నాయుడు కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. కాలనీకి వచ్చిన దగ్గుపాటి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. కాలనీలో అడగు డగునా పూల వర్షం కురిపించారు. ఆయన రోడ్ షోతో పాటు ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. కాలనీ వాసులు చాలా సమస్యలు దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో వంక నుంచి నీరు ఇళ్లలోకి వస్తోందని.. ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తాగునీరు, డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందన్నారు. కొందరు వికలాంగులు ఇళ్ల పట్టాలు కావాలని దగ్గుపాటికి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వికలాంగులకు ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. రుద్రంపేట పంచాయతీ చాలా పెద్దదని ఇలాంటి చోట కనీస అభివృద్ధి చేయకుండా ఐదేళ్లు ఎమ్మెల్యే ఏం చేశారని ప్రశ్నించారు. కనీస మౌళిక వసతలు కల్పించకుండా ప్రతి రోజు

మిగతా 2లో

## అట్టహాసంగా అస్మిత్‌రెడ్డి నామినేషన్ పర్వం

- జనసంద్రంగా మారిన తాడిపత్రి
- తాడిపత్రి పట్టణంలో కోలాహలం
- కనుచూపుమేరా జనాలు
- భారీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసిన అస్మిత్ రెడ్డి







అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

తాడపత్రి ఉమ్మడి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి శుక్రవారం నామినేషన్ పర్వం అట్టహాసంగా సాగింది. తాడపత్రి పట్టణం మొత్తం జనసంద్రంగా మారి భారీ ఎత్తున ఆయనకు మద్దతు తెలిపేందుకు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు. తాడపత్రి నియోజకవర్గంలో జెసి అస్మిత్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తాడపత్రి పట్టణంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు. ఆయన నివాసం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కొనసాగింది. ప్రజలకు అభివాదం చేస్తూ వారి వెంట నడిచేందుకు అశేష జన ప్రవాహం కదిలింది. ఆయనకు ఎటు చూసినా జన ప్రభంజనం దర్శనమిచ్చింది. పట్టణంలో ర్యాలీ సంజీవనగర్, పుట్లూరు రోడ్డు పోలీస్ స్టేషన్ సర్కిల్ చేరుకుంది.

మిగతా 4లో

## పేద విద్యార్థి కోసమే ఇంగ్లీష్ మీడియం చదువులు



- అమ్మ ఒడితో విద్యా వ్యవస్థకు మరింత ఊపు
- ప్రతి కుటుంబంలో విద్యావంతులు కావాలన్నదే జగనన్న లక్ష్యం
- ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** అమ్మ ఒడి పథకం తో ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంగ్లీష్ మీడియం ద్వారా మరింత విద్యా వ్యవస్థ రూపుదిద్దుకొందని కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్లచెరువు మండలంలోని అల్లు గుండు పంచాయతీలు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ అహ్మద్ కొనసాగిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను కదిరి ఎమ్మె ల్యేగా గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి

మిగతా 2లో



## రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం సృష్టిస్తుంది

తోపుదుర్తి కుటుంబానికి రోజులు దగ్గరపడ్డాయి

- ప్రజలు ప్రజా ప్రభుత్వానికి స్వాగతం పలుకుతున్నారు
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని సృష్టించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల సునీత తెలియజేశారు. శుక్రవారం రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి మండలం కోనాపురం, బాలే పాలెం, తల్లి మడుగుల గ్రామాలలో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్‌తో కలిసి

మిగతా 03 ▸▸



## గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో అగ్నిమాపక వార్షికోత్సవాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అగ్నిమాపక వార్షికోత్సవాల సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి లింగమయ్య, సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో అగ్నిమాపక నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్లోలర్ ఆటోమేటిక్ స్ప్రింక్లర్ ను తప్పనిసరిగా అమర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని దృశ్య రూపంలో నిర్వహించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాల వల్ల ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఏదైనా అగ్నిమాపక విపత్తు జరిగితే వెంటనే సిబ్బంది

మిగతా 2లో

## రాష్ట్రంలో వైసీపీ ప్రభంజనం ఖాయం

- కుప్పంలో చంద్రబాబు ఓటమి తథ్యం
- కూటమి వల్ల రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదు
- పోలవరంను చంద్రబాబు ఏటీఎంగా మార్చుకున్నారని మోదీ అనలేదా?
- చంద్రబాబును చూస్తే ఓట్లు పడవనే మోదీని చూసి వేయాలంటున్నారు
- ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరి ఏదీ?
- టీడీపీ, జనసేన, బీజేపీకి ప్రజలు బుద్ధిచెప్పండి
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపు
- 12వ డివిజన్‌లో కొనసాగిన 'ఇంటింటికీ వైసీపీ'



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్‌సీపీ ప్రభంజనం ఖాయమని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి స్పష్టం చేశారు. ఈసారి కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఓటమి తథ్యమని జోస్యం చెప్పారు. నగరంలోని 12వ డివిజన్‌లో శుక్రవారం 'ఇంటింటికీ వైసీపీ' నిర్వహించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. 2014 నుంచి 2019 వరకు వారు కలిసే ఉన్నారని, కానీ ఐదేళ్ల పాలనలో అన్నింట్లో వైఫల్యం చెంది అవినీతిలో కూరుకుపోయారని తెలిపారు. 2019 ఎన్నికల్లో సమయంలో పోలవరంను చంద్రబాబు ఏటీఎంగా మార్చుకున్నారని సాక్షాత్తూ

మిగతా 2లో

## ఐఐటి, నీట్ అకాడమీ లలో ప్రవేశానికి 21న ఫేజ్ 2 పరీక్ష

### అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐఐ టి, నీట్ అకాడమీ లలో ప్రవేశానికి ఈనెల 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ బిఆర్ఏజి సెట్‌బి 2024 ప్రవేశ పరీక్షలో ప్రతి కనబరిచిన అభ్యర్థులకు ఇప్పటికే మొబైల్ కు మెసేజ్ , ఫోన్ ద్వారా సమాచారం కూడా అందించినట్లు తెలిపారు. ఫేజ్ 2 పరీక్షకు ఆన్లైన్లో నమోదు నమోదు చేసుకున్న ప్రతి విద్యార్థి తమ ఐడెంటి కార్డు, లేదా ఆధార్ కార్డుతో ఏప్రిల్ 21న ఉదయం 9 గంటలకు అనంతపురం రూరల్ మండలం కురుగుంట సాంఘిక సంక్షేమ పాఠశాల పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు జరుగుతుందని, ఏవైనా సందేహాలు ఉంటే అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, లేదా డిసిఓ కార్యాలయంలో సంద్రర్శించాలని ఆయన తెలిపారు.

## దైవ కార్యముల వలన ధర్మం వృద్ధిచెందుతుంది

### సాయి ట్రస్ట్ సేవలను అభినందించిన దత్త విజయానంద తీర్థ స్వామీజి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** దైవ కార్యముల వలన ధర్మం పెరిగి, ధర్మం పెరగుటవలన దేశం సుభిక్షం అవుతుందని మైసూర్ దత్త పీటం ఉత్తరదికారి శ్రీ దత్త విజయనంద తీర్థ స్వామి అన్నారు. ఈ దినం మైసూర్ వెళ్ళు మార్గం లో మధ్యమున జయ లక్ష్మి పురం లోని దత్త పీటంకు స్వామి విచ్చేసారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ ఇటివల స్వామి వారి ఆశీస్సులతో జరిగిన సీతమ్మ వారి సారె కార్యక్రమం గురుంచి తెలిపి తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్, మనం బుక్ అఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ యు.ఎస్.ఎ బుక్ అఫ్ రికార్డ్స్, లండన్ బుక్ అఫ్ రికార్డ్స్, 4 రికార్డ్స్ ను స్వామి కి చూపించి వారి ఆశీర్వాదం అందు కున్నారు.ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్,దత్త పీటం ట్రస్ట్ శర్మ గోపాల్, సుజాత, శ్రేయ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ ప్రభంజనం ఖాయం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ అనలేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబును చూస్తే ఓట్లు పడవని, అందుకే మోదీని చూసి ఓటు వేయాలని కోరుతున్నారని చురకలంటించారు. అవకాశ వాద రాజకీయాలు చేస్తున్న కూటమికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముస్లిం లకు అమలవుతున్న 4 శాతం రిజర్వేషన్లపై మూడు పార్టీలు స్పష్టమైన అభిప్రాయం తెలియజేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు, పోలవరం పూర్తి చేసే విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని కేంద్రం చెబుతోందని, దీనిపై క్లారిటీ ఇవ్వకుండా ఓటు అడిగే హక్కు టీడీపీ, జనసేన, బీజేపీకి లేదని చెప్పారు. రాష్ట్రమంతా మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావాలని కోరుకుంటోందని,రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఐదేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఏంటి?

▸▸ మొదటి పేజీ తరువాయి

గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ వంక సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ప్రజలంతా ఈ సైకో పాలనను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 13వ తేది ఎప్పుడు వస్తుందా.. చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడు చేసుకుందామా అని ఎదురు చూస్తున్నారని దగ్గుపాటి అన్నారు. మేము ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంకు చైర్మన్ జె.ఎల్. మురళీధర్, మాజీ మేయర్ మదమంచి స్వరూప, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, జనసేన వీర మహిళ రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత, వడ్డర్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవెళ్ళ మురళి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు జయరామి రెడ్డి రాయలసీమ బలిజ సంఘ యువజన అధ్యక్షుడు తొండపాటి రమేష్, రాయల్ మధు, నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయారు, మైనార్టీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సైపుద్దిన్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, క్లస్టర్ ఇంచార్జ్ లు గోపాల్ గౌడ్, సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, నటేశ్ చౌదరి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల బాషా, మాజీ ఎంపిపి శ్రీనివాసరెడ్డి, రుద్రంపేట పంచాయితీ అధ్యక్షుడు భాష, టిడిపి నాయకులు బోయపాటి బాలప్ప, మాజీ ఎంపీటీసీ అక్కులప్ప, గంగవరం అంజి, పోతులయ్య, చరణ్, నారా లోకేష్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఖాసిం వందలాది మంది తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సుంకలమ్మ అవ్వ రథోత్సవం

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలో కొలువైన శ్రీ సుంకలమ్మ అవ్వ నూతన రథోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈ రథోత్సవ వేడుకలకు ప్రజలు, భక్తాదులు భారీగా తరలివచ్చారు. చుట్టుముట్టు గ్రామాలే కాకుండా పక్కన్ను కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భారీ సంఖ్యలో ప్రజలు, భక్తాదులు తరలివచ్చి సుంకులమ్మ దేవమ్మ రథోత్సవాన్ని తిలకిం చారు. ఈ సందర్భంగా ప్రజలు, భక్తాదులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ రథోత్సవంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పేద విద్యార్థి కోసమే

## ఇంగ్లీష్ మీడియం చదువులు

▸▸ మొదటి పేజీ తరువాయి

లబ్ధి చేకూరిందని తెలి పారు. ముఖ్యంగా అమ్మ వాడి పథకం, పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం అందించడం ద్వారా వారు ఉన్నత విద్యను అభ్యసించి దేశ విదేశాలలో రాణించా లన్న ఉద్దేశంతో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తీసుకు రావడం జరిగిందని తెలియజే శారు. అలాగే నాడు- నేడు పనుల ద్వారా బడులను ఆధునీకరించి విద్యారంగంలో సమూల మార్పులు తెచ్చిన జగనన్న తోనే పేద పిల్లల భవిష్యత్తు కి పునాది వేయడం జరిగిందన్నారు. చదువుకుంటున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బూట్లతో పాటు చదు వుకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదల పిల్లల చదువులకు ఇబ్బందులు రాకూడదనే ప్రతిబిడ్డ తల్లి బ్యాంకు ఖాతాలో అమ్మఒడి జమ చేసిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థు లకు వసతి దీవన, విద్యా దీవెన నిధులు అందించడంతో ఉన్నత విద్యకు ప్రోత్సాహం లభించింది. వైద్య విద్యార్థుల కోసం 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో వైద్య విద్యను అందిస్తున్న జగనన్నతో రాష్ట్రంలోని విద్యారంగం ఎంతో పురోగ తిని సాధించింద న్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివా సరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి అనితవిశ్వ నాథరెడ్డి, పాల ఏకరి రాష్ట్ర డైరెక్టర్ దశరథరా మయ్య నాయుడు, కన్వీనర్ బట్టి హైదర్ వలీ, సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, లక్ష్మీపతి యాదవ్, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, ముస్తఫా, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలం, గురుగుంట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమ మద్యం అమ్ముతున్నారు అనే సమాచారం మేరకు సింగనమల ఎస్ ఐ సిబ్బంది గురుగుంట్ల గ్రామం లో మల్లికార్జున రెడ్డి అనే వ్యక్తి ఇంటి వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహించగా 26 (180ml) మద్యం బాటల్ ఉన్నట్లు గుర్తించిన ఎస్ ఐ మద్యం బాటిల్లు మరియు మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిల్ సీజ్ చేసి వ్యక్తి పై కేసు నమోదు చేశారు.సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ఇలాంటి కార్యకలాపాలకి పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్య లు తీసుకుంటామని తెలిపారు. అనంతరం సింగనమల మండలం మరియు చుట్టుపక్కల గ్రామాలలో ఏ అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలానే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తమ సేవలను ప్రజలకు అందిస్తామని సింగనమల ఎస్ ఐ చంద్రశేఖర్ తెలిపారు. కానిస్టేబుల్ అంజన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ మనుగడకు ఆధ్యాత్మికత ఎంతో అవసరం

### మైసూరు దత్తపీఠం ఉత్తరోత్తర పీఠాధిపతి దత్త విజయానందతీర్థ స్వామిజీ



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవరచుకో వాలని మైసూరు దత్తపీఠం ఉత్తరో తర పీఠాధిపతి దత్త విజయా నందతీర్థ స్వామిజీ పేర్కొన్నారు. పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్తపాదుకా క్షేత్రంను శుక్రవారం ఆయన సందర్శించారు. వరాం జనేయ స్వామి, అనఘా ఆత్రేయ దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతనను అలవరచు కున్నప్పుడే సన్మార్గంలో జీవిస్తారన్నారు. మానవ మనుగడకు ఎంతగానో దోహదప డుతుందన్నారు. భక్తిభావంతోనే జీవితం సాఫల్యమవుతుందన్నారు. ప్రతి రోజూ దేవాలయాన్ని సందర్శిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తదానంతరం నూతన వధువరులను ఆశీర్వదిం చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి పెద్ద ఎత్తున చేరికలు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :**పామిడి మండ లంలోని కట్టకిందపల్లి గ్రామంలోని 30 కుటుంబాలను మాజీ మంత్రి, గుంత కల్లు నియోజకవర్గం ఎన్డీయే అసెంబ్లీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిం దు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవి ష్యత్తు ముడిపడి ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఎన్డీయే ప్రభు త్వంతోనే సాధ్యపడుతుందన్నారు. అందుకే టీడీపీలోకి చేరినట్లు వారు వెల్లడిం చారు. మామీద నమ్మకంతో పార్టీలోకి రావడం ఎంతో సంతోషదాయకమని, మీన మ్మకాన్ని వమ్ము చేయమని గుమ్మనూరు ఈశ్వర్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గంగాధర్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో

## అగ్నిమాపక వార్షికోత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

తీసుకోవాల్సిన జాగ్రత్తల ద్వారా ఎంతో ఉపకరిస్తాయి అన్నారు. ఆర్ఎం ఓ డాక్టర్ పద్మజ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సిబ్బందికి ఎంతో ఉపయోగకరం అన్నారు. హాస్పిటల్లో అకస్మాత్తుగా మంటలు ఏర్పడినప్పుడు భయపడకుండా వారు సూచించిన విధానాలను అవలం బిస్తే ఎలాంటి ప్రమాదాలు సంభవించవు అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించడం ద్వారా కొత్తవారికి కూడా అవగాహన ఏర్పడుతుంది అన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని, ఐసియన్స్ శోభ, రేష్మ, ప్రసన్న, నీలిమ, రసూల్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మీ ఓటే మీకు భవిష్యత్తు

### -నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ రాజ్‌కుమార్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** పామిడి సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గుంత కల్లు నియోజకవర్గ చీఫ్ నోడల్ ఆఫీసర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఓటు హక్కును సద్వినియోగంపై ఓటర్ల అవగాహన కొరకు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి పెన్నానది ఒడ్డు వరకూ ఈ ర్యాలీ చేపట్టారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్లో ఓటు విలువపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరరావు, ఈఓఆర్డీ శశికళ, రీసర్వే డిప్యూటీ తహసీ ల్దార్ షేక్షావలి, ఆరడబ్ల్యూ ఎస్ ఏఈ బాలకృష్ణ, ఈఓ చంద్రశేఖర్, మెప్మా సీఈఓ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా వైసీపీ విస్తృత ప్రచారం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలోని పలు కాలనీలలో శుక్రవారం వైసీపీ విస్తృత ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలుతో కలిసి ఇంటింటికీ వెళ్లి కర పత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పట్టణంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకున్నారన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యేగా వై వెంకట్రామి రెడ్డి మరోసారి గెలిపించాల్సిన ఆవశ్యత ఎంతోగానో ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందజేసిన ఘనత వైసీపీకే దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జ్ జానకిరామిరెడ్డి, శ్రీకాంత్రెడ్డి, పరమేశ్వ రరెడ్డి, మిడుతూరు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మసముద్రం మండలంలో వైసీపీకి షాక్

### టీడీపీలో చేరిన ఎరడికేరా ఎంపీటీసీ మారతమ్మ, ఆమె భర్త అంజి, ఎర్రగొండాపురం నుంచి 8కుటుంబాలు చేరిక



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం ఎరడికేరా గ్రామ ఎంపీటీసీ మారతమ్మ, ఆమె భర్త అంజి వైసీపీకి రాజీనామా చేసి కళ్యాణదుర్గం తెలుగు దేశం, బీజేపీ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో ప్రజావేదిక వద్ద టీడీపీ కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పాలవెంకటాపురం పంచాయతీ ఎర్రగొండాపురం గ్రామం వైసీపీకి చెందిన 8కుటుంబాలు సురేంద్ర బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గౌరసంద్రం మారెమ్మ దేవాలయంలో ఘనంగా ధ్వజ స్తంభం ప్రతిష్ఠ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ గౌరసంద్రమారమ్మ దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మారెమ్మ దేవాలయంలో ఉదయం 6 గంటల నుండి గంగపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యహవచనం, కలశ స్థాపన, నవగ్రహ ఆరాధన, ధ్వజస్తంభం ప్రతిష్ట అనంతరం గణపతి, నవగ్రహ దుర్గ,కళన్యాస, అంగన్యాస, వాస్తు హెూమాలు నిర్వహించి అనంతరం ధ్వజస్తంభంకు పురోహితులచే పూజలు నిర్వహించి ధ్వజస్తంభం ను ప్రతిష్టించారు. అనంతరం మహాబలి పూర్ణహుతి మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్టించిన ధ్వజస్తంభానికి అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు భజన మండలి వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులతో గౌరసంద్ర మారెమ్మ దేవాలయం కిటకిటలాడింది.

## మున్సిపాలిటి వార్డు ఇంచార్జ్‌లతో సమావేశం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గుమ్మ నూరు జయరాం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గుంతకల్లు మున్సిపాలిటీ వార్డు ఇంచార్జిలకు మీటింగ్ నిర్వహిం చారు. ఈ మీటింగులో గుమ్మనూ రు జయరాం అందర్నీ ఉద్దేశిస్తూ జరగబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలని కోరడం జరిగింది. ఈ సారి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసి గుమ్మనూరు జయరాంను గుంతకల్ ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మానికి గుంతకల్లు మునిసిపల్ టీడీపీ, బీజేపీ, జనసేన వార్డ్ ఇంచార్జీలు, పవన్ గౌడ్, కసాపురం దేవేంద్ర, మరియు టీడీపీ సీనియర్ నాయకులు, పాల్గొనడం జరిగింది.

## వివాహ మహోత్సవానికి హాజరైన గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గుమ్మనూరు జయరాం సోద రుడు గుమ్మనూరు నారాయణ స్వామి పట్ట ణంలోని పాత గుంతకల్లోని శ్రీ అంజనేయ స్వామి గుడిలో వివాహ కార్యక్ర మానికి హాజరు కావడం జరిగింది. గుమ్మనూరు నారాయణ స్వామి వధువరులను పెళ్లి సంద ర్భంగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ప్రతాప్, నందీశ్వర్ మరియు టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్ రావాలి

### జెసిఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్రానికి మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కావాలని జెసిఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని ఆయన తెలిపారు. ఏ గడపకు వెళ్లన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని పెద్ద ఎత్తున ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పాంప్లెట్లను అందించి ప్రజలకు అవగాహన కల్పించారు. వైయస్సార్సీపి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కళ్యాణదుర్గం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా...

### ఆదరించి గెలిపించండి

### దుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి చేసి చూపిస్తానని దుర్గం టిడిపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి సురేంద్రబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం పట్టణంలోని బోయ వీధి, చౌడమ్మ గుడి వీధి, భావి బసవేశ్వర గుడి పలు వీధులలో ప్రచార కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తూ ప్రచారం చేస్తూ ఆయన ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తనకు అవకాశం కల్పించాలని పట్టణంలో ఎక్కడ చూసినా మురుగునీటి కాలువలు అద్వానంగా ఉంటూ అపరిశుభ్రతకు నిలయంగా ఉందని పాలకవర్గాలు గాని అధికార వర్గాలు గాని పట్టించుకోకపోవడం బాధాకరమని ఇటువంటి దౌర్భాగ్య ప్రభుత్వ



పాలన మనకు అవసరం లేదని ప్రజాభివృద్ధి ప్రజాపాలన జరగాలంటే ఒక్క తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమవుతుందని కావున టిడిపిని ఆదరించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కళ్యాణదుర్గంలో తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించి అధినేత చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని అదేవిధంగా చంద్రబాబును ముఖ్య మంత్రి చేద్దామని అందుకు ప్రజలందరూ సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీని ఆదరించి ప్రజాపాలనకు సిద్ధమయ్యే విధంగా తమవంతుగా కృషి చేయాలని ప్రజలకు తెలియజేస్తూ రేపు నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పార్టీని గెలిపించాలని ప్రజలకు వివరిస్తూ అంతే విధంగా కళ్యాణ దుర్గంలో తనను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం కల్పించాలని సురేంద్రబాబు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు విశేషంగా పాల్గొంటూ ప్రచార కార్యక్రమం హెూరెత్తించారు.

## ఆర్థిక సాయంగా రూ.10వేలు అందించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణంలోని 11వ వార్డు నివాసులైన మహబూబ్ భార్య మూడు రోజుల క్రితం మరణించడం జరిగింది. అది తెలుసుకున్న గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి వారి ఇంటికి విచ్చేసి వారి కుటుంబానికి పరామర్శించి 10,000 రూపాయల ఆర్థికసహాయం చెయ్యడం జరిగింది. వారి కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ ఇంచార్జ్ పరుశురాం, ముక్కన గుణశేఖర్, చిప్పగిరి ప్రతాప్ కసాపురం దేవేంద్ర రామన్న, జనసేన గుంతకల్లు మైనార్టీ లీడర్ ఫెరోజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం సృష్టిస్తుంది

▸▸ మొదటి పేజీ తరువాయి



ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ఎత్తున ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలిపేందుకు ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని ఆమె తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. తోపుదుర్తి కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయని వారి కుటుంబానికి పుట్టగతులు ఉండవని ఆమె జోష్యం చెప్పారు. రానున్నది ప్రజా ప్రభుత్వమేనని ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు తమ ప్రభుత్వానికి బాసటగా నిలుస్తారని ఆమె తెలియజేశారు. కూటమి అభ్యర్థులు అన్నిచోట్ల అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన తమ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో ఆత్మీయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరుతూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు విడపనకల్లులో ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా బంద్

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని మాలపురం విద్యుత్ సబ్ స్టేషన్ లో 5ఎంఏ ట్రాన్స్ఫర్మార్ ను 8ఎంఏ ట్రాన్స్ఫర్మార్ కు మార్చుతున్నారని, దీంతో 20వ తేదీ శనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విలేకర్ల సమావేశంలో కరెంటు ఎఇ సత్యం తెలియజేశారు. సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలందరూ గమనించవలసిందిగా తెలియజేశారు.

## కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన టిడిపి బిజెపి ఓటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ని అక్కడ మెజార్టీతో గెలిపించుకుందాం అని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. శుక్రవారం అనంతపురం నియోజకవర్గ రాజీవ్ కాలనీ పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. జనసేన టిడిపి బిజెపి కూటమి ప్రజా ప్రభుత్వ స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం ఘటనలో

# ఇరు పార్టీల వారిపై కేసుల నమోదు

### నిష్పక్షపాతంగా చట్టపరమైన చర్యలకు ఉపక్రమించిన పోలీసులు

### మళ్లీ ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా కేసుల నమోదుతో పాటు ఇరువైపుల వారిని బౌండోవర్ చేయిస్తున్నాం

### కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఘటనలో ఇరు పార్టీల వారిపై కేసుల నమోదు చేశామని డీఎస్పీ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని ఎర్రనేల వీధిలో గురువారం తెదేపా, వైసిపి వారి మధ్య జరిగిన ఘటన తెలిసిందే. సదరు ఘటనపై నిష్పక్షపాత చర్యలు చేపట్టామన్నారు. వైసిపి, తెదేపా వారు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కళ్యాణదుర్గం అర్బన్ పోలీసు స్టేషన్లో కేసులు క్రైం నంబర్ 92/2024 మరియు క్రైం నంబర్ 93/2024 నమోదు చేశామన్నారు. ఇరువైపులా ఈ రెండు కేసుల్లో కలిపి 20 మంది నిందితులుగా ఉన్నారన్నారు. కేసుల నమోదు అనంతరం మిగితా చట్టపరమైన చర్యలకు ఉపక్రమించామన్నారు. అంతేకాకుండా... ఈతరహా ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ కేసుల్లో ఉన్న ఇరువైపుల వారిని మండల తహశీల్దార్ వారి ముందు బౌండోవర్ చేయిస్తామని డీఎస్పీ తెలిపారు.

## ఉరవకొండ పట్టణంలో ఈనెల 17 న జరిగిన ఘటనలో ఇరు పార్టీల వారిపై కేసుల నమోదు

### తదుపరి చట్టపరమైన చర్యలకు సిద్ధమైన పోలీసులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉరవకొండ పట్టణంలో ఈనెల 17 న జరిగిన ఘటనలో ఇరు పార్టీల వారిపై కేసులు నమోదు చేశామని సి.ఐ సురేష్ బాబు తెలిపారు. ఈనెల 17 వ తేదీన ఉరవకొండ పట్టణంలోని శ్రీలక్ష్మి నరసింహ కాలనీలో తెదేపా కార్యకర్తలు మరియు వైసిపి కార్యకర్తలు మధ్య గొడవ జరిగిన విషయం విదితమే. సదరు ఘటనపై పారదర్శక చర్యలు చేపట్టామన్నారు. వైసిపి, తెదేపా వారు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఉరవకొండ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్లో కేసులు క్రైం నంబర్ 99/2024 మరియు క్రైం నంబర్ 100/2024 నమోదు చేశామన్నారు. ఇరువైపులా ఈ రెండు కేసుల్లో కలిపి 16 మంది నిందితులుగా ఉన్నారన్నారు. కేసుల నమోదు అనంతరం మిగితా చట్టపరమైన చర్యలకు ఉపక్రమించామన్నారు. అంతేకాకుండా... ఈతరహా ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ కేసుల్లో ఉన్న ఇరువైపుల వారిని మండల తహశీల్దార్ వారి ముందు బౌండోవర్ చేయిస్తామని సి.ఐ పేర్కొన్నారు.

# జగన్ సర్కార్ పై అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

**వైసీపీ హయాంలో దళితుల హత్యాకాండ జరిగింది**

**దళితులపై దాడులు జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీది 7వ స్థానం**

**రాష్ట్రంలో 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి**

**ఇప్పుడు తోట త్రిమూర్తులను ఎందుకు కాపాడుతున్నారు?**



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై హత్యాకాండ జరిగిందని.. అనంతపురం అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 1996లో జరిగిన "శిరోముండనం" కేసులో విశాఖపట్నం కోర్టు వైసీపీ నాయకుడు తోట త్రిమూర్తులకు శిక్ష విధించిందన్నారు. అలాంటి వ్యక్తిని వైసీపీ నాయకులు కాపాడుతున్నారంటే దానికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. దళితను తీవ్రంగా అవమానించి దాడులు చేసిన వారికి జగన్ రెడ్డి ఆశ్రయం కల్పిస్తున్నారని ఫైర్ అయ్యారు. నాడు దళితుడిని చంపిన అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడని విమర్శించారు. జగన్ రెడ్డి నడుపుతున్న ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయిని.. ఈ ప్రభుత్వంలో ఎస్సీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,035 మంది దళితులపై దాడులు జరిగాయని.. ఎన్.సీ.ఆర్.బీ నివేదిక ప్రకారం దళితులపై దాడులు జరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ 7 వ స్థానంలో ఉందన్నారు. 2021లో మొత్తం 208 మంది ఎస్సీ మహిళలు, చిన్నారులపై దాడులు జరగ్గా, 33 మంది దళితులు హత్యకు గురయ్యారన్నారు. 2020లో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 39 మంది చిన్నారులు సహా మొత్తం 111 మంది ఎస్సీ మహిళలు వేధింపులకు గురయ్యారన్నారు. కేవలం దాడులు, హత్యలు, అత్యాచారాలే కాకుండా జగన్ రెడ్డి స్వయంగా దళితులకు రావాల్సిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎత్తివేశారన్నారు. ఇలాంటి జగన్ కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ పత్రికా సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి నరసింహ, ఎం ఆర్ పి ఎస్ యూత్ ప్రెసిడెంట్ నాగార్జున, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కె.పి. కదిరప్ప, శ్రీనివాసులు, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి నామినేషన్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం వై మధుసూదన్ రెడ్డి సిపిఎం నాయకులు మధుసూదన్, ఆయన కుటుంబ సభ్యులు వై. అవినాష్ రెడ్డి, వై నిఖిల్ నాథ్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జెసి కేతన్ గార్గ్ కు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమి తరఫున ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తో పాటు విభజన హామీల అమలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఈ సందర్భంగా కోరుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు వచ్చే నెల 13వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని, హస్తం గుర్తుకు ఓటు వేయాలని, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వై మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# హౌస్ సర్జన్ల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 2019 హౌస్ సర్జన్ల మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సమరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా పునీత్ రెడ్డి, త్రివేణి, కార్యదర్శిగా మౌనిక, ట్రెజరర్ గా వర్ష, సహాయ కార్యదర్శులుగా చేతన్, నవ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కళ్యాణ్, వికాస్ దేవ సాయి, సంజు సత్యన్, అమీనా, సాయి సింధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరజెండ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ ల డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, డాక్టర్ సునీతాలు ప్రత్యేకంగా అభినందించారు.

## పన్నులు కట్టించుకుంటున్నారు...

# మరి పారిశుధ్యం ఎక్కడ

**కట్టిన పన్నులు ఎక్కడికి వెళుతున్నాయి**

**ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బోయవీధి, 16వ వార్డు చౌడమ్మ గుడి వీధి, 17వ వార్డు బావి బసవేశ్వర గుడి వీదుల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. కాలనీల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్ షో, ర్యాలీల్లో పాల్గొన్నారు. అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీ వారు ప్రజల నుంచి పన్నులు అయితే కట్టించుకుంటున్నారు తప్పితే వాటి ద్వారా ప్రజలకు అవసరమైన డ్రైనేజిలు నిర్మించడం కానీ, ఉన్న డ్రైనేజిల శుభ్రం చేయకపోవడం చాలా దారుణమని, దుర్గంధం, మురికి నీటి కారణంగా కాలనీల్లో దోమలు పెరిగి అనేక రకాల వ్యాదుల బారిన పడుతున్నా కూడా మున్సిపాలిటీ అధికారులు కానీ, ప్రభుత్వం కానీ స్పందించకపోవడం చూస్తుంటే మరి ప్రజలు కడుతున్న పన్నులు ఎక్కడికి పోతున్నాయో అర్థం కావడం లేదు. ప్రజలు కట్టిన పన్నులు మున్సిపాలిటీకి కాకుండా తాడేపల్లి ప్యాలెస్ కు వెళుతున్నాయేమో అన్న అనుమానం వస్తోందని మరో రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు వేసుకుని అవసరమైన చోట డ్రైనేజిలు, సీసీ రోడ్లు నిర్మించి ప్రజలు కట్టిన పన్నులకు న్యాయం చేస్తామని, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంటామన్నారు. అందుకు మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్టహాసంగా

# అస్మిత్‌రెడ్డి నామినేషన్ పర్వం

▸▸ మొదటి పేజీ తరువాయి





అక్కడి నుండి సిబి రోడ్డు మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది. ఆయనతోపాటు జనసేన బిజెపి నాయకులతో పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి పార్టీ భారీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఎక్కడ చూసినా అశేష ప్రజా వాహినితో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. తాడపత్రి నియోజకవర్గంలో తప్పకుండా విజయం సాధిస్తామని ప్రజల అండదండలు పూర్తిగా ఉన్నాయన్నారు. తన విజయం పై ఆయన ధీమా వ్యక్తం చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నియోజవర్గం ఇంచార్జ్ రంగనాథరెడ్డి తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలకు అభివాదం చేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

# ప్రజలను పీక్కు తింటున్న జలగ జగన్

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రజలను ప్రజా సొమ్మును దోపిడీ చేయడమే జగన్కు తెలుసు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ఆయన తన పాలనను కొనసాగిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో ఉన్న కనేకల్లు లో ప్రజా గళం బహిరంగ సభ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఆయన భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రజల కష్టాలను పట్టించుకోవు హెచ్ ఎల్ సి ని పట్టించుకోరుద. సాగునీరు త్రాగునీరు పట్టించుకోని జగన్ అవసరమా తమ్ముళ్లు అంటూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారములో భాగంగా శుక్రవారం కనేకల్ ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో ప్రచార వాహనంపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులు ప్రజలకు అభివాదం తెలుపుతూ కనేకల్ క్రాస్ నుండి బస్టాండ్ వరకు ప్రజలకు అభివాదం తెలుపుతూ బస్టాండ్ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రపంచమంతా 12 లక్షల కియా కార్లు తిరుగుతున్నాయి అంటే తెలుగుదేశం పార్టీ హయాంలో తెచ్చిందేనన్నారు దేశమంతా అనంతపురం జిల్లా పేరు వినిపిస్తుందన్నారు. రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టు లకు తెలుగుదేశం పార్టీ హాయంలోనే పెద్ద పీట వేసామన్నారు. జీడిపల్లి గొల్లపల్లి కి నీరు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కింది అన్నారు. జీడిపల్లి నుండి రాయదుర్గం గుమ్మగట్ట భైరవణతిప్ప ప్రాజెక్టుకు 960 కోట్లతో పూర్తి చేసి నీరు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు . 2014 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామన్నారు. జగన్ ప్రభుత్వములో 2 వేల ఐదు వందలు కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు అన్నారు. హెచ్ ఎల్ సి విస్తరణ పూడిక తీయకపోతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి పనులను ప్రారంభించామన్నారు. అప్పట్లోనే జగన్ ప్రభుత్వంలో ఇవన్నీ పక్కనపెట్టి అభివృద్ధి 20 ఏళ్ల పాటు వెనుకకూ నెట్టారు అన్నారు. జిల్లాకు మొట్టమొదటిసారిగా కృష్ణా జలాలను తీసుకురావాలన్న కోరుకున్న వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. రాయదుర్గం నియోజకవర్గం గుంతకల్లు ప్రాజెక్టుకు 4.5 కోట్లు ఖర్చుపెట్టి 11 80 కోట్లతో పూర్తిచేయాలని పనులు ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు పనులు పక్కనపెట్టి రైతుల నోట మట్టి కొట్టారన్నారు. రాయదుర్గం ప్రజలు సాగునీటికి త్రాగునీటికి హెచ్ ఎల్ సి నీటికి అల్లాడుతున్న ప్రజలను చూడడానికి కూడా రానీ ముఖ్యమంత్రి జగన్ మనకి అవసరమా తమ్ముళ్లు అన్నారు. బస్టాండ్ ప్రాంగణమంతా జన సముద్రంతో నిండిపోయింది. ప్రజా సొమ్ము ను పూర్తిగా లూటీ చేసి తన పబ్బం గడుపుకుంటున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు అనేక సంక్షేమ పథకాలను అందించి వారికి ప్రజా ప్రభుత్వం పై పూర్తి నమ్మకం కలిగిస్తామని తెలిపారు. ప్రజల కోసమే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలియజేశారు.. ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

# హిందూపురం అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన నందమూరి బాలకృష్ణ



**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా సార్వత్రిక ఎన్నికలు – 2024 లో భాగంగా హిందూపురం అసెంబ్లీ నియాజక వర్గం తెలుగు దేశం బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధిగా నందమూరి బాలక్రిష్ణ అదేవిధంగా ఆయన సతీమణి వసుంధర దేవితో కలిసి శుక్రవారం నాడు హిం దూపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ అబిషేక్ కుమార్ కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం తహశీల్దార్, సి హెచ్ శివ ప్రసాద్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి. లేపాక్షి తహసిల్దార్ యం.బాల నరసింహులు, చిలమత్తూర్ మండల తహసిల్దార్ భాగ్యలత, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.అమరేంద్ర, ఎన్నికల రెవిన్యూ, మునిసిపల్ సిబ్బంది పాల్గొనారు.

## పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి ఆర్డీఓ కార్యాలయం నందు నామినేషన్ వేశారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖకు మధుసూదన్ రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మధుసూదన్ రెడ్డి పోటీలో ఉండగా అందుకు సంబంధించిన నామినేషన్ పత్రాలను శుక్రవారం అధికారులకు అందజేశారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని.. ఆదరించండి



### ఎమ్మెల్యే తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమం కోసం పరితపిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆదరిం చాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఓటర్లకు పిలుపుని చ్చారు. శుక్రవారం మండలంలోని మహమ్మ దాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డిపల్లి, మహమ్మదాబాద్, గొల్లపల్లి, కొక్కంటి వారిపల్లి గ్రామాలలో దుద్దుకుంట కిషన్ రెడ్డి ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఫ్యా న్ గుర్తుకే ఓటు వేయా లని ఓటర్లను అభ్యర్థిం చారు. దుద్దుకుంట కిషన్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల్లో భాగంగా అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సంద ర్భంగా దుద్దుకుంట కిషన్ రెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే పుట్టపర్తి నియోజకవ ర్గం లో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మార్కు స్పష్టంగా కనపడుతుం దన్నారు. ఇందుకు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పథకాలు కళ్ళ ఎదుట కనబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు, మారుమూల గ్రామాలకు తార్ రోడ్లుతో పాటు, నిరుపే దల సొంత ఇంటి కల నెరవేర్చుందుకు ఏకంగా 26 వేల పక్క గృహాలు మంజూరు చేసి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఇలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన దుద్దుకుం ట శ్రీధర్ రెడ్డిని మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థిం చారు. ఇందుకు ఆయా గ్రామాల ప్రజలు దుద్దుకుంట కిషన్ రెడ్డిని ఎంతో ఆప్యా యంగా పలకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, రాష్ట్ర బత్ర జుల సంఘం డైరెక్టర్ మధుసూదన్ రాజు, సర్పంచ్ లు ఆదినారా యణ, శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఆదినా రాయణ, శంకర, మండల బూత్ కమిటీ కన్వీనర్లు రంగారెడ్డి, నరసింహారెడ్డి, లచ్చి, వైయస్సార్ సిపి నాయకులు పొగాకు భాష, బచ్చు, తబ్రెజ్, ఉత్తప్ప, ఆన్సర్, సిద్ధారెడ్డి, కొండారెడ్డి, గోపాల్ రెడ్డి, బాబు, అమరేంద్ర, రాజారెడ్డి, నాగభూషణం, తదిత రులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

### ఎన్నికల పరిశీలకుడు అమిత్ కుమార్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఎన్నికల పరిశీలనను సంబంధిత అధికారులు పారదర్శకంగా చేపట్టాలని పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ కుమార్ సూచించారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి జరుగుతున్న ఎన్నికల విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక గది నుండి సీ.సీ. కెమెరాల ద్వారా ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చేపట్టిన నిఘా వివరాలు, చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల వ్యయపరిశీలన విభాగం,ఎంసిఎంసి, మీడియా సెంటర్, ఫిర్యాదుల పర్యవేక్షణ కంట్రోల్ కేంద్రం మరియు కాల్ సెంటర్ పనితీరు గురించి ఆరా తీశారు.ఎన్నికల వ్యయ పర్యవేక్షణ బృందం ఖచ్చితంగా ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అమలుచేయాలని, సకాలంలో రోజువారీగా నిర్దేశించిన నివేదికలు సిఇఓ కార్యాలయానికి ఎప్పటికప్పుడు సత్వరమే సమర్పిం చాలని,ప్రతి రిపోర్టును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని ఆదేశించారు. పక్కా ప్రణాళికా ప్రకారం విధులు చేపట్టాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా ఆయా విభాగాలు అప్రమత్తంగా ఉంటూ కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు. పర్యవేక్షణ విధుల్లో భాగంగా టీవీలు , పత్రికలు, సోషల్ మీడియాలో ప్రసారమయ్యే ఎన్నికల ప్రచారాలపై ప్రత్యేక దృష్టిని సారించి ప్రచార వ్యయాన్ని అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగానే పరిగణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, సిపిఓ విజయకుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో రామాంజనేయరెడ్డి,వ్యయ పర్యవేక్షణ విభాగము నోడల్ అధికారి వెంకటాచలపతిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సునీల్ ఒక సెట్ నామినేషన్ దాఖలు



**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సునీల్ కుమార్ ఆయన సతీమణి సారికతో కలిసి తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఒక సెట్ నామినేషన్ పత్రాలనుదాఖలుచేశారు.నామినేషన్ కు తోలుత అభ్యర్థి సునిల్ కుమార్ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్నతో పాటు టిడిపి కూటమిల నేతలు, టిడిపి సీనియర్ నేతల నడు మ పట్టణంలో కెరింతలు, కోలాహలం నడుమ నామినే షన్ దాఖలు చేయడానికి తహసిల్దార్ కార్యాలయం వరకు భారి ఎత్తున ప్రదర్శన గా తరలి వచ్చారు.ఈ సందర్భం గా ఎన్నికల విధుల్లో వున్న మడకశిర అప్ గ్రేడ్ సిఐ మనోహర్, అడ్డుతగిలి ఎన్ని కల నియమవళి ఆధారంగా ఎన్నికల రిటర్నింగ్ కార్యాల యంలోకి 5 మందికి మాత్ర మే అనుమతి వుందని సహకరించాలని సూచించారు. సిఐ సూచనతో అభ్యర్థి సునీలు ఆయన సతీమణి సారిక,న్యాయవాది నారాయ ణ గౌడ్, సీనియర్ నేత నరసింహమూర్తి తదితరులు నామినేషన్ దాఖలు చేయడానికి తరలి వెళ్లారు.రిటర్నింగ్ కార్యాల యం లోనికి వెళ్లిన అభ్యర్థి సునీల్ తన ఒక సెట్ నామినేషన్ పత్రాలను న్యాయవాది నారాయణ గౌడ్ పరిశీలన అనంతరం రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్ కు సమర్పించారు. నామినే షన్ పత్రాలను సంబందిత అధికారికి సమర్పించి కార్యాలయం నుండి బయటికి వచ్చిన అభ్యర్థి సునీల్ స్థాని క పాత్రికేయులతో మాట్లాడు తూ మడకశిర తెలుగుదేశం జనసేన భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేడు తొలి ఫస్ట్ సెట్ నామినేషన్ దాఖలు చేసానన్నారు. కూట మీలఅభ్యర్థిగా నన్ను మడక శిర ప్రజలు అత్యధిక మెజార్టీ తో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తారని ఆశిస్తున్నాని తన అభిప్రాయాన్ని వెలిబు చ్చారు. ముందుగా నాకు ఈ అవకాశం కల్పించిన జాతీ య అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, మోడీ గార్లకు నా ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేస్తున్నాని చెప్పా రు. ప్రధానంగా పార్టీ అధిష్టానమే నా నామినేషన్ దాఖలు కి కావాల్సిన అన్ని ఏర్పాట్లకు మార్గం శుభం కార్డు వేసిందన్నారు . ఈ సందర్భంగా పలువురు అభ్య ర్థి మార్పు అంటూ వస్తున్న వదంతుల విషయాన్ని వివర ణ కోరగా ఇందుకు అభ్యర్థి సునీల్ కుమార్ స్పందిస్తూ అభ్యర్థి మార్పు అనేది పత్రికల్లో, ప్రసార మాధ్యమా ల్లో వచ్చిన వాటిని నేను సైతం చూశానని తెలిపారు . కానీ నాకు ఇంతవరకు అధిష్టానం నుంచి ఎలాం టి అధికారిక సమాచారం కాని, ఎలాంటి సందేశాలు రాలేదు అందుకే దాని గురించి నేను ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదని సమాదానం ఇచ్చారు. నాకు చంద్రబాబు, లోకేష్ ,పవన్ కళ్యాణ్,మోడీ జీ పెద్దల ఆశీర్వాదం ఉందని బలంగా విశ్వసిస్తున్నాని 'కావున తప్పకుండా మడక శిర తరఫున నేనే తెలుగుదే శం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ధీమాగా చెప్పారు. నా నామినేషన్ దాఖలకు పార్టీ శ్రేణులే నాకు అన్ని రకాలుగా సహా య సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఒక్క ఛాన్స్ ఇస్తే జగన్ రెడ్డి ఏపీనీ సర్వనాశనం చేశాడు

- మళ్ళీ వైసీపీకి అవకాశం ఇస్తే ఏపీనే లేకుండా చేస్తాడు
- చంద్రబాబు తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యం
- టీడీపీయువ నేత పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి -పులగంపల్లి పంచాయతీలో భార్య గెలుపు కోసం మండు టెండను సైతం లెక్క చేయని పల్లె వెంకట కృష్ణ కిషోర్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల్లో జగన్ రెడ్డి కి రాష్ట్ర ప్రజలు ఒక్క ఛాన్స్ ఇస్తే ఆంధ్రప్రదేశ్ ను సర్వనా శనం చేశాడని, మళ్లీ అవకాశం ఇస్తే పూర్తిగా రాష్ట్రాన్నే లేకుండా చేస్తాడని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తనయుడు టిడిపి యువనేత పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య మంత్రి జగన్ నుద్దేశించి విమర్శించా రు. శుక్రవారం మండలంలోని పులగం పల్లి పంచాయతీలో మండుటెండను సైతం లెక్కచేయకుండా సతీ మణి పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం స్థానిక టీడీపీ నాయ కులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంతో వినయం ,విధేయత,సహనం ఉన్న యువ నాయకుడని పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి అని గ్రామ ప్రజలు కొనియాడారు. ఈ ఎన్నికల ప్రచారం లో యువ నేత పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి తగి న తనయుడు అని అందరి నోట ఇప్పుడు వినిపిస్తున్న జనం మాట. ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలను తన అద్భుతమైన మాట ప్రసంగాలతో ప్రజల్లో కిషోర్ రెడ్డికి అనూహ్య స్పందన లభిస్తోంది. అన్ని వర్గాలను ఆదరి స్తూ వారిని మెప్పిస్తు బాగా కలసిపోయి అందరినీ ఆప్యా యంగా చిరునవ్వు తో పలకరిస్తూ ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నాడు యువ కిషోర్ రెడ్డి. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తన బలమైన మాటలతో ప్రత్యర్థి పార్టీ నేతలపై విరుచుకుపడితే యువ నేత పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి యువత , మహిళలు,వృద్ధులను ఆకట్టుకునేలా తన ప్రసంగాన్ని కొనాసా గిస్తుండడంతో ప్రజలు సైతం ఎండను కూడా లెక్కచేయకుండా ఆ ప్రసంగం కోసం కాలం మర్చిపోతున్నారు . భవిష్యత్ లో ఇదే తీరుతో పల్లె రఘు నాథ్ రెడ్డి తనయుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ముందుకు వెళ్తే తండ్రికి తగ్గ తన యుడు మంచి నాయ కుడిగా ఎదుగుతాడని అని గ్రామాల్లో ఎక్కడ చూసినా జనాల్లో వినిపిస్తోంది. మండలం పులగం పల్లి పంచాయతీలో పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా భర్త పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సతీమణి పల్లె సింధూర రెడ్డి విజయం కోసం పులగంపల్లి పంచాయతీలోని బోగిటివారి పల్లి , కాయలోల్లపల్లి ఎర్ర చెరువుపల్లి, పులగం పల్లి గ్రామాల్లో పర్యటించి యువత , మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. వైసీపీకి ఎన్నికల్లో మళ్ళీ అవకాశం ఇస్తే రాష్ట్రం బూడిద పాలు అవుతుందని హెచ్చ రించారు. టిడిపికి అధికారం ఇస్తే చంద్ర బాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్ర దేశ్ సమగ్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలను కోరారు. వైసిపి ఎన్ని ఆటం కాలు సృష్టించినా ప్రజలు భయపడ కుండా మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని హిందూపురం పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడు ను ముఖ్య మంత్రిగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ టిడిపి మండల కన్వీనర్ మైలే శివశంకర్, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ,మాజీ కన్వీనర్ కేశవరెడ్డి తోపాటు టిడిపి జనసేన బిజెపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంతో అగ్ని ప్రమాదం ముప్పు నుండి తప్పించు కోవచ్చు

### ఎస్ ఎఫ్ ఓ విజయ్ కుమార్



**మడకశిర మేజర్ న్యూస్ :** అప్రమత్తం ద్వారా అగ్ని పెను ప్రమాదం ముప్పు నుండి విలువైన ప్రాణాలను, ఆస్తుల ను, సంరక్షించుకునే అవకా శం ఉంటుందని ఎస్ఎఫ్ఓ విజయకుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరిం చుకొని శుక్రవారం పట్టణంలో నిప్రభుత్వ కమ్యూనిటీ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి ఆవరణంలోనూ,కె ఆర్ ప్రైవేట్ ఆస్పత్రి లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎఫ్ ఎస్ ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూఅగ్ని భద్రతను నిర్ధారించుకొని దేశ నిర్మాణా నికి సహకరించాలని ఆయన హితవు కోరారు.ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రామాణికమైన విద్యుత్ పరికరాలను మాత్ర మే వినియోగించడం ద్వారా అగ్ని ప్రమాదాలు జరగడానికి అవకాశాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నా రు.ఒకవేళ అన్ని సక్రమంగా ఉన్న ఊహించని విధంగా ప్రమాదం సంభవిస్తే ముందస్తుగా అగ్ని విపత్తు స్పందన కార్యాలయానికి చెందిన 101 ఫోన్ నెంబర్కు సమా చారం అందించి సహకరిం చాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలోఅగ్ని విపత్తు స్పందన శాఖ కార్యాలయ సిబ్బంది ఎల్ఎఫ్లు తిరుపాల్,శ్రీకాంత్,డిఓపి గంగాద్రి,ఎఫ్ఎం లు రవికు మార్,గంగాధర్ నాయక్, రాజేష్ ,మంజునాథ్ ,జగదీష్ తదితర సిబ్బందితో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**-పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రాష్ట్రం బాగుపడాలంటే అభివృద్ధిలో దూసుకు వెళ్లాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం రొద్దం మండల పరిధిలోని తురకలపట్నం, పాతర్లపల్లి, పెద్దకోడపల్లి, లోచర్ల, రాగి మేకల పల్లి, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపేట వేసింది టిడిపి ప్రభుత్వమే అని అన్నారు. ఈసారి టిడిపి ప్రభుత్వం అధికారంలో రాగానే మహిళలకు పెద్దపీట వేస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామనితెలిపారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15 వేల రూపాయలు ఖాతాలో జమ చేస్తామని దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇదే కాకుండా ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం యువకుల నిధి కింద నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు సహాయం బీసీలకు రక్షణ చట్టం అమలు చేస్తామన్నారు. రాబోవు ఎన్నికల్లో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె పార్థసారథి ని పెనుగొండ అభ్యర్థిగా నన్ను సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని సవితమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఈ చిన్నప్పయ్య, సుబ్బరత్నమ్మ, నరసింహులు, చంద్రమౌళి, మాధవ నాయుడు, జివిపి నాయుడు, శ్రీనాథ్ చౌదరి, టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొలి నామినేషన్ దాఖలు చేసిన

# కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి ఎస్ సవిత తొలి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. శుక్రవారం నాడు ఉదయం తమ ఫ్యామిలీతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం పూర్తి వివరాలతో నింపిన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి అపూర్వ భారత్‌కు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియల్లో ఎలాంటి వివాదాలు చోటు చేసుకోకుండా డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి

# ఉషశ్రీ చరణ్ తొలి నామినేషన్ దాఖలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన అసెంబ్లీ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వ భారత్ కు తొలి నామినేషన్ పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి పెనుగొండ కోటలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేస్తామని మరోసారి తమ సత్తా చాటుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## రెండో రోజు ఒక నామినేషన్ దాఖలు

**-బీఎస్పీ అభ్యర్థిగా**
**సాకే వినయ్ కుమార్ నామినేషన్**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం రెండో రోజు ఒక నామినేషన్ దాఖలయింది. 18వ తేదీ నుంచి నామినేషన్ల పర్వం మొదలవగా మొదటి రోజు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా రెండో రోజు బీఎస్పీ అభ్యర్థిగా సాకే వినయ్ కుమార్ అటహాసంగా తమ నామినేషన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. మొత్తంగా ఇప్పటివరకు రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. బీఎస్పీ తరఫున నామినేషన్ వేసిన సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ బీఎస్పీ అధినేత్రి మాయావతి జిల్లా నాయకుల సహకారంతో పి బీఎస్పీ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల సహకారంతో వచ్చే ఎన్నికల్లో బిఎస్పి విజయ దుందుభి మోగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా నామినేషన్ దాఖలు చేయడానికి 25వ తేదీ వరకు గడువు ఉంది. ప్రధాన ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి, వైసిపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కూడా నామినేషన్ దాకలి చేయాల్సి ఉంది.

# సంక్షేమాల రథసారథి జగన్మోహన్ రెడ్డి

**-పెనుకొండ కోటపై వైసీపీ జెండా ఎగురవేస్తాం**
**- ఉషశ్రీ చరణ్**



**పెనుకొండ, పెనుకొండ మేజర్ :** సంక్షేమ పథకాల సారథి, అభివృద్ధి సామ్రాట్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ తెలిపారు. స్థానిక పట్టణ పరిధిలోని 19 మరియు 20 వార్డులలో కల కోనాపురం, మంగాపురం, కొండాపురం గ్రామాలలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని వైకాపా శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చి గజ మాలలతో, పూల వర్షంతో, హారతులతో ఘన స్వాగతం పలికి జై జగన్, జై ఉషమ్మ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల సారథి జగన్ అని, ఆయన ఉంటేనే సాదా బీదా అందరికీ మంచి జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లందరికీ అభినవ అంబేద్కర్ గా పనిచేస్తున్నాడని, ప్రతి గ్రామంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని, గ్రామాలలోని ప్రజలు, లీడర్లు అందరూ మేము సిద్ధం అంటూ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారని, పెనుకొండ నియోజకవర్గం లో వైసిపి వైపు వార్ వన్ సైడ్ అవుతుందని, బాలకృష్ణ, సత్య కుమార్ గుమ్మనూరు జయరాం నాన్ లోకల్ కాదా అయితే వారిని ఓడించాలనే కదా ప్రచారం చేస్తున్నారని, గుమ్మనూరు జయరాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు బెంజ్ కార్ మంత్రి, పేకాట మంత్రి అన్నారు. ప్రస్తుతం టిడిపిలోకి వచ్చినప్పుడు బంగారం అయిపోయారా అన్నారు. 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు తెలుగుదేశం పార్టీ ఏం చేశారు అంటే సమాధానం ఉండదు కానీ, ప్రస్తుతం విమర్శలతోనే ముందుకు వెళ్తున్నారని ఆంధ్రప్రదేశ్లో టిడిపిని చిత్తుచిత్తుగా ఓడించి 175 కు 175 సీట్ల సాధించి ఒక ప్రభంజనం సృష్టిస్తామని, పెనుకొండ నియోజకవర్గం లో 50 వేల మెజారిటీతో పెనుకొండ కోటపై వైసిపి జెండా ఎగురవేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేను స్థానికుడిని అందుబాటులో ఉంటా..ఆదరించండి

**- ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యర్రగుంటపల్లి బాబే నాయక్ తండా,గుర్రం బైలు, ఎర్రబెల్లి గ్రామా లలో శుక్రవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ జోరుగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామా ల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ స్థానికంగా అందరికీ అందు బాటులో ఉంటాను.. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆదరిం చండి అంటూ ఓట ర్లను విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఆరు సూపర్ సిక్స్ హామీలపై ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, శంకర్ నాయుడు రాజారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, ఆనంద్ రెడ్డి, హరినాయక్, పీజీ మల్లికార్జున ప్రవీణ్ కుమార్, వాల్మీకి అశోక్ చిన్నప్ప జియావుల్ల, తోట సరోజమ్మ శ్రీరా ములు నాయక్, ఉత్తన్న నాయక్, బాగేపల్లి చలపతి, రామానుజన్ రెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

**-అవినీతి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం**
**-మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు**

**ధర్మవరం మేజర్ న్యూస్** అవినీతి రౌడీయిజంలో మునుగు తేలుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోసి ఎన్డీఏ కూటమిని ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ధర్మవరం మండల మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఎన్ డి ఏ ధర్మవరం అసెంబ్లీ బిజెపి అభ్యర్థి సత్యకుమార్ హిందూపురం టిడిపి ఎంపీ అభ్యర్థి పీకే పార్థసారథి విజయం కోసం మండలంలో విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం ఓబులాయన పల్లి ఓబులైన పల్లి తండా తదితర గ్రామాలలో ఓటర్లను స్వయంగా కలిసి బిజెపి అభ్యర్థి సత్యకుమార్ గెలిస్తే ధర్మవరం నియోజకవర్గానికి తనకున్న పలుకుబడితో మీ కష్టాలు తీరుస్తారంటూ ఆయన ఓటర్లకు వివరించారు. మేకల రామాంజి మాట్లాడుతూ 50 రోజులలో చంద్రబాబు నాయకత్వంలో ప్రజా రంజక ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాబోతుందని కూటమి ప్రభుత్వం ఏర్పాటు అనంతరం సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరగబోతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలందరూ ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించబోతున్నారని మేజర్



ఆయన ఓటర్లకు వివరించారు., నరేంద్ర మోడీ,చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడబోయే ఎన్డీఏ ప్రభుత్వం పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి.కే పార్థసారథి సైకిల్ గుర్తుకు,ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ నాయకుడు సత్యకుమార్ యాదవ్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు అశోక్, టిడిపి నాయకులు భాస్కర్, నరసింహులు, శేఖర్, రాయుడు, ఆదినారాయణ, రవి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## మహిళల కన్నీటికి కారకుడు జగన్మోహన్ రెడ్డి



పుట్టపర్తి మేజర్ న్యూస్: రాష్ట్రంలో మహిళల కన్నీటికి కారకుడు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర పేర్కొన్నారు. శు క్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి,మార్లపల్లి గ్రామాలలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మద్యపానం రద్దు చేసిన తర్వాత మళ్లీ ఎన్నికలలో ఓటు అడుగుతానని మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. పుట్టపర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తెలుగుదేశం పార్టీకి పట్టం కడితే పుట్టపర్తి నియోజకవర్గంకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామని ఆమె పేర్కొన్నారు. రైతులను పూర్తిగా విస్మరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ తో పాటు శ్రీరాంరెడ్డి, బొమ్మయ్య, శ్రీరాం నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మడకశిరలో విద్యుత్ అంతరాయం

### డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రమణ్య ప్రసాద్

**మడకశిర మేజర్ న్యూస్** : మడకశిర నియోజకవర్గంకు సరఫరా అయ్యే ప్రధాన విద్యుత్ లైన్132కేవీ సబ్ స్టేషన్ గొల్లపల్లి లైన్ అత్యవసర మరమ్మత్తుల నేపథ్యంలో శనివారం మడక శిర ప్రాంతం లో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్న దని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్ర మణ్య ప్రసాద్ తెలిపారు. ప్రధాన విద్యుత్ సరఫరా లైన్ మరమ్మత్తు కారణంగా మడకశిర మండలం లోని మడకశిర, నీలకంఠా పురం, కళుమ్రి, ఆర్.అనంతపురం ఉప కేంద్రం పరిధి లోని గ్రామాల యందు 20 న శనివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ అంతరాయము ఏర్పడనున్న దని చెప్పారు. ఈ సాంకేతిక సమస్య మూలాన ఏర్పడను న్న విద్యుత్ సరఫరాలో అంతరాన్ని వినియోగదా రులందరు గుర్తెరిగి విద్యుత్ అధికారులకు సహకరించా లని ఆయన కోరారు.

## జనసేన పార్టీలోకి 60 కుటుంబాలు చేరిక



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : మండలం లోని తంగే దుకుంట పంచాయతి లోని మద్దికవారి పల్లిలో వైసిపి నుంచి జనసేన పార్టీ లోకి పుట్టపర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ సమక్షంలో మండల అధ్యక్షులు మేకల ఈశ్వర ఆధ్వర్యంలో శుక్రవారం దాదాపు 60 కుటుంబాలను కండువా కప్పి ఆహ్వా నించడం జరిగింది. చేరిన వారు పార్టీలో చేరిన వారిలో వైసిపి 6వార్డు మెంబర్ యం.లక్ష్మీపతి, 7వ వార్డు బి. లక్షిపతి, రామ్మోహన్, మద్దక బాలచంద్ర , మద్దక అశోక , ధనుంజయ్, పవన్, మురళి, అనిల్, పవన్ కళ్యాణ్ ,తరుణ్ కుమార్, విష్ణువర్ధన్, తేజ, భానుచందర్, నవీన్ కుమార్ , రామ్మోహన్, కిరణ్ కుమార్, రంజిత్, శ్రీనివాస్, భాను ప్రకాష్, పలువురు పార్టీలో చేరారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి క్రృషి చేయాలని జనసైని కులని కోరారు. పలు గ్రామాల్లో పర్యటించి సైకిల్ గుర్తు కు ఓటు వేసి ఎన్ డి ఏ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని అఖండ మెజారిటీ తో గెలిపించాలని ప్రజల ను కోరారు .ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్ , ప్రధాన కార్యదర్శి సతీష్ కొండబోయన, న్యాయవాది హేయ్ శేఖర్ ,తలసాని దివాకర్ రెడ్డి, శంకర్,ఆ ర్ట్ శ్రీనా, దనుంజయ, చంద్ర, రియాజ్, పాల్గొన్నారు .

## మహమ్మదాబాద్‌లో వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన కిషన్ రెడ్డి



**అమడగూరు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని మహమ్మదాబాద్ బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దు కుంట తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తొలు త ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దు కుంట కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు, ప్రజలు శ్రేయస్సు దృష్ట్యా కార్యాలయా న్ని ప్రారంభిం చామ న్నారు. ఈ కార్యాల యాన్ని వైఎస్ఆర్సిపి శ్రేణులు సద్వినియోగం చేసుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేయాల న్నారు. అలాగే రెండోసారి ముఖ్య మంత్రిగా జగనన్నను ఎమ్మెల్యేగా దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి మంచి మెజార్టీతో గెలిపించేందుకు వైయస్సార్సీపీ శ్రేణులు నిరంతరం కష్టపడి పుట్టపర్తిలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను రెండోసారి ఎగరేసేందుకు అందరు గట్టిగా కృషి చేయా న్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

### సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్

గత ప్రభుత్వం ,నేటి ప్రభుత్వాలు సైతం దివ్యాంగుల సమస్యల పట్ల స్పందించలేదని వారి సమస్యలను పరిష్కరించేందుకే స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి చట్టసభలో స్థానం సంపాదించాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యమని వికలాంగుల సంఘం నాయకుడు స్వతంత్ర అభ్యర్థి తన కంటి నారాయణస్వామి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం వందలాది మంది అభిమానులు కార్యకర్తలు నడుమ పుట్టపర్తి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు . అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై స్పందించే నాయకులు లేని కారణంగా నేను చట్టసభల్లో అడుగు పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నానని తనను ఆశీర్వదించాలని కోరారు. గత ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు, వికలాంగుల సమస్యలు తీర్చలేదని అందుచేత రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు అధిష్టానమేరా జిల్లా నాయకులు అండతో పుట్టపర్తి నియోజకవర్గ వికలాంగుల పక్షాన స్వతంత్ర అభ్యర్థిగా నిలబడుతున్నానని ఇప్పటికే పుట్టపర్తి నియోజ కవర్గ వ్యాప్తంగా పర్యటించానని నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు తన దృష్టికి వచ్చాయని ముఖ్యంగా నీటి సమస్యతో నిరుద్యోగ , యువతకు ఉపాధి తదితర సమస్యలతో నియోజకవర్గ వ్యాప్తంగా




ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒకరి మీద ఒకరు బురద జల్లుకోవడమే సరిపోయిందని పుట్టపర్తి అభివృద్ధి పట్టించుకోలేదని అందుచేత వికలాంగుడైన తనకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు టిఎండి షఫీ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం కే, రామాంజనేయులు, జిల్లా కమిటీ మెంబర్లు ధనుంజయ, వీరేష్ బాబు, హరి, ఆంజనేయులు, నారాయణ ,బుక్కపట్నం, నల్లమాడ ,కొత్తచెరువు, పుట్టపర్తి, ఆమడగూరు, ఒడిసి మండలాల నుండి వందలాదిమంది అభిమానులు, వికలాంగులు పాల్గొన్నారు.

## జగనన్న కోసం కొనసాగుతున్న వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్** : గోరంట్ల పట్టణానికి చెందిన వివిధ 1, 2, 3, 4, 5వ సచివాలయాలకు చెందిన 34 మంది గ్రామ వాలంటర్లు మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో మాకు భవిష్యత్తు కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రి గా చేసుకోవడం కోసం పెనుకొండ నియోజకవర్గంలో ఉషశ్రీ చరణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ తమ గ్రామ వాలంటరీ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి గోరంట్ల ఎంపీడీవోకు తమ రాజీనామా పత్రాలను సమర్పించడం జరిగినది.

## వడ్డెర్ల మద్దతు సవితమ్మకే...

### గెలుపే లక్ష్యంగా దూసుపోతాం

### - వడ్డెర సంఘం నాయకుల భరోసా



**గోరంట్ల, మేజర్ న్యూస్** : రాబోయే ఎన్నికల్లో పెనుగొండ నియోజకవర్గం తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకే వడ్డేర కులస్తుల మద్దతు పలుకుతోందని సవితమ్మ గెలుపే లక్ష్యంగా దూసుపోతామని వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి వేముల గోవిందరాజులు, గోరంట్ల నాయకులు శిరగవాండ్లపల్లి పల్లపు మహేష్, కృష్ణప్రసాద్, రామాంజనేయులు, రవి మోహన్, పరిగి, హనుమయ్యా, బుచేపల్లి, రామంజి ఇంకా పలువురు వడ్డెర కులస్తులు నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను శుక్రవారం నాడు పెనుగొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వడ్డెర సంఘం నాయకులు సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ గెలుపే ధ్యేయంగా ప్రతి వడ్డెర కులస్తుడు ఒక్క సైనికులా పనిచేస్తామని సవితమ్మను ఎమ్మెల్యే గా గెలిపించుకుందాం అంటూ వడ్డెర కులస్తులు ప్రతిజ్ఞ పునారు. వడ్డెర కులస్తులకు సమన్యాయం జరిగేది తెలుగుదేశం పార్టీతోనే అంటూ వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నారు వడ్డెర్లు అందరూ ఐక్యముత్యంతో ఉండి వడ్డెర కులస్తులు ఆధ్వర్యంలో గోరంట్లలో సోమవారం నాడు జరిగే వడ్డెర కులస్తుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ముఖ్య అతిథిగా వస్తారని కనుక నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులు పెద్దఎత్తున గోరంట్లకు తరలి రావాలని వడ్డెర సంఘం నాయకులు గోవిందరాజులు, హనుమయ్యా, పల్లపు మహేష్, శిరగవాండ్లపల్లి, రామంజి, కృష్ణప్రసాద్, రవి తదితరులు పిలుపునిచ్చారు.

## తాగునీరు వృథా కాకుండా చూడండి



**గోరంట్ల, మేజర్ న్యూస్** : గోరంట్ల మండల ఆంజనేయ స్వామి కాలనీ దగ్గరికి వెళ్లే రోడ్డులో పైపులైన్లు పగలడంతో కాలనీవాసులకు అందే నీరు వృధా అవుతుందని, మోహన్ రావు కాలనీ ప్రజలకు వేసవికాలం కావడంతో నీరు చిక్కగా ఈ కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాహం తీర్చే నీరు వృధా చేయడం సరికాదని, కాబట్టి భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పంచాయతీ సెక్రెటరీకి వెంటనే ఆ పైపులైన్లు సరిచేసి కాలనీ ప్రజలకు నీరు సరఫరా చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నామని కాలనీ వాసులు కోరారు.

## టిడిపికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాజీనామా



**కదిరి టౌన్, మేజర్ న్యూస్**: మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురయా భాను టిడి పికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె తన స్వగృ హంలో శుక్రవారం విలేకరుల సమావే శంలో తన రాజీనామా లేఖను తన భర్త షేక్ బాబ్జాన్ కలిసి రాజీనామా పత్రాన్ని చూపారు. వారు మాట్లాడుతూ.. తెలు గుదేశం పార్టీ అభి వృద్ధికి నిరంతరం కృషిచేసిన ఏ మాత్రం గుర్తింపు లేని ఈ పార్టీలో కొనసాగడం ఇష్టం లేక టిడిపికి రాజీనామా చేస్తున్నాన ని పేర్కొన్నారు. మొదటినుండి నుండి ఎన్నో కష్టాలను భరిం చి ఆ పార్టీ ఎదుగు దలకు పాటు పడ్డ తమకు సరైన గుర్తింపు లభించక లేదన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసలు



**కదిరి, మేజర్ న్యూస్** : సంక్రాంతి పండుగ సందర్భముగా అత్యు త్తమ సేవలతో అద నపు బస్సులు నడిపి, కదిరి డిపో కు గణనీ యమైన ఆదాయం నకు సమకూర్చి, ప్రయాణికులకు ఉత్తమ సేవలందించిన కదిరి డిపో అసిస్టెంట్ మేనేజరు ఎస్.హరిత, అసిస్టెంట్ ఇంజనీరు డి.రామక్రిష్ణ గార్లకు కడప జోన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టరు గిడుగు వెంకటేశ్వరరావు నుండి అభినందన పత్రాలు అందుకు న్నారు. ఈ మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా రవాణా అధికారి మధు సూదన్ నుండి అభినందనలు అందు కున్న సందర్భముగా కదిరి డిపో నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసో షియేషన్ నాయకులు హరిమోహన్, ఎన్.వి. రమణ, బైరిశెట్టి, రామక్రిష్ణ, నారాయణ స్వామి, లక్ష్మీనారయణ ల అధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కదిరి డిపో మేనేజరు బి.మై నోద్దీన్ హాజరై అవార్డు గ్రహీతలను సన్మా నించి, వారి సేవలను కొనియాడారు. తమకు అవార్డులు వచ్చినం దులకు కారణమయిన కదిరి డిపోసిబ్బందికి సన్మాన గ్రహీతలు రామక్రిష్ణ, హరిత లు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## మీ నమ్మకాన్ని

# వమ్ము చేయను

**-మీకు అండగా ఉంటా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**

**- బొంతలపల్లిలో టిడిపిలోకి 150 కుటు బాలు చేరిక**

**తనకల్లు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని చీకటిమాని పల్లి, బొంతలపల్లి గ్రామాలకు శుక్రవారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ రాగా మహిళలు, ప్రజలు హారతులు పడుతూ.. బాణ సంచాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బొంతల పల్లి లో ఏర్పాటు చేసిన సభలో 150 కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట కండువాలు వేసి సాద ర స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో పెద్ద సంఖ్యలో యువ కులు ఉండడంతో వారిని ఉద్దేశించి కందికుంట మాట్లా డుతూ యువశక్తి అనుకుంటే సాధించ లేనిది ఏదీ లేదని అందరూ కలిసికట్టుగా పనిచేసి ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. నిరుద్యోగ యువతకు యువ గళం ద్వారా 3000లు భృతి చెల్లించేలా ప్రణా ళికలు రూపొందిం చబడ్డాయన్నారు. నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలం లో రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందని, అభివృద్ధి లేని కుంటు పడిన సాగునీటి ప్రాజెక్టులు, ఆగిన పోలవరం,రాజధాని లేని రాష్ట్రం ఈ పరిస్థి తులను అన్నింటిని అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఇకపో తే గడిచిన 5 ఏళ్లలో రైతుల పరిస్థితి దయ నీయంగా ఉందని రైతులకు ఇచ్చే ఉచిత కరెంటు ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. వ్యవసాయ పనిముట్లతో పాటు రైతు రథం కార్యక్రమం ద్వారా ట్రాక్టర్లు అంద జేసిన ఘనత తెలుగు దేశం పార్టీకే దక్కు తుందని అతివృష్టి అనావృష్టి ద్వారా పంటలు కోల్పోయిన రైతులకు వాతావరణ బీమా తో పాటు ఇన్పుట్ సబ్సిడీ అందక రైతులు ఎన్నో కష్టాలు పడుతు న్నారన్నారు. సభలో ఉన్న మైనార్టీల ఉద్దేశించి మైనార్టీల బాగు కోసం తెలుగు దేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమా లను తీసుకొచ్చిందని, వాటిలో ముఖ్యంగా



దుల్హన్ పథకం ద్వారా పెళ్లి చేసుకునే ముస్లిం మహిళకు ఆర్థిక సహాయం అందించే బతకాలని కూడా పదవ తరగతి చదవా లన్న నిబంధనలతో తూట్లు పొడిచార న్నారు. పార్టీని అభి మానించి ఆదరించి ముఖ్యంగా నన్ను నమ్మి నియోజకవర్గ అభివృద్ధికి బా టలు వేసుకోవడానికి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలతో పాటు మీ నమ్మకాన్ని వమ్ము చేయను..మీ కష్టాలకు అండగా నిలబడ తానని భరోసాని చ్చారు. పార్టీలో చేరిన వారు మాజీ యంపీ టీసీ గోపాల్ రెడ్డి, నీలకంఠ జక్కల సుబ్బరామ్, శంకర్ రెడ్డి, సురేంద్ర, చంద్ర శేఖర, మెకానిక్ రమణ, హరి, సిద్ధా రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజశేఖర్, రాళ్లపల్లి భాష, సలీం భాష, బావా జీ.నవీన్, వేమ నారా యణ, శ్రీనివాసులు, ఆనంద్, వెంకటేష్ రెడ్డి , శేఖర్, గంగాధర, వేమ నారాయణ, అంజి, వేణు, చంద్ర, అంజి, వెంకటరమణ, ఈశ్వరప్ప, నరేష్, రామన్న, హరికృష్ణ, రామచంద్ర, రామా నుజులు, రమణల తోపాటు పెద్ద ఎత్తున యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సీనియర్ నాయ కులు చీకటిమాని పల్లి ఈశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రవీంద్ర రెడ్డి, మాజీ కన్వీనర్లు రాజారెడ్డి శంకర్ నాయుడు, బ్రహ్మ నంద రెడ్డి నాగేంద్ర ప్రసాద్, హరి నాయక్, బాగేపల్లి చలపతి, రమణారెడ్డి తెలుగు యువత అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, జన సేన నాయకులు కొట్టు కుమార్, కె.వి.రమణ సత్య కుమారి, మాజీ సర్పంచ్ గోవిందు శ్రీరాములు నాయక్ ఉత్తన్న నాయక్, నరసింహులు, ఓబులేసు, చిన్నప్ప రమణ, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# రాష్ట్రమంతా ఫ్యాన్ గాలివీస్తోంది

**- కదిరిలో మళ్లీ ఫ్యాన్ ప్రభంజనమే**

**- ఎన్నికల ప్రచా రంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైయ స్సార్సీపి అధికారం లోకి రావడం ఖాయ మని.. రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ గాలి వీస్తోందని.. కదిరిలో సైతం మళ్లీ వైసీపీని గెలవబోతోందని ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. తన ప్రచార కార్యక్రమంలో ఎవరి నోట విన్నా జగన్ మాటే నని తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఐదవ వార్డులో ఆ పార్టీ యువ నాయకుడు ప్రణీత్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు లోని ఓటర్లతో మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించ బోతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గాలిలో ప్రతిపక్షాల కూటమి అడ్రస్ గల్లం తవ్వడం కాయ మన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమా భివృద్ధి పథకాలతో చేసిన మేలును గుర్తు పెట్టుకుని వంచనకు పాల్పడుతున్న చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రజలే తగిన గుణపాఠం చెబు తారన్నారు. విద్యా వైద్య రంగాలలో విప్ల వాత్మకమైన మార్పులు చేపట్టి పేదవాడి అభి వృద్ధికి కృషి చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరనీ తెలిపారు.

ఈ ప్రచార కార్యక్ర మంలో హిందూపురం పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు వజ్ర



భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ ఎండి ఇస్మాయిల్, వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషా, వైస్ చైర్ పర్సన్ కొమ్ము గంగా దేవి శంకర్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వేముల ఫయాజ్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అస్మదీయులకు అందలం

**-అన్ని వర్గాలకు నరకయాతన**

**ధర్మవరం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**గత ఐదు సంవత్స రాల వైకాపా దుర్మార్గ దౌర్జన్యాలు, ఆక్రమ ణలు వల్ల ఈ ప్రభు త్వంలో అన్ని వర్గాల వారు నష్టపోయారని, రాష్ట్రం అన్ని రంగా లలో వెనకబడిందని, ఉద్యోగాల భర్తీ ఊసే లేక నిరుద్యోగులు వలసపోతున్నారని, రైతన్నల వెన్ను విరి చారని, వారు మాత్రమే ప్రజాధనాన్ని దోచు కుంటూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగి స్తున్నారని రానున్న ఎన్నికలలో రాక్షస పాలన అంతం మొం దించి, రామ రాజ్య స్థాపన చేద్దామని శుక్రవారం మండల పరిధిలోని పెద్ద బ్రాహ్మణపల్లి లో నిర్వహించిన ప్రజా సభలో ధర్మవరం ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ క్యాలెండర్, మెగా డి.ఎస్.టి ప్రకటి స్తానని ఇచ్చిన హామీ నేటికి పగటి కలగానే నిలిచిపోయిందన్నారు. తన బంధువులకు, మిత్రులకు, ఎంపీలుగా సాధన సభ్యులుగా, ఉన్నత పదవులలో నియమించుకున్నారన్నారు, మద్యపాన నిషేధం మరిచార న్నారు. పెండింగ్ ప్రాజెక్టులు విస్మరిం చారన్నారు. నవర త్నాలు ఒక బూటకం మన్నారు. నూతన పరిశ్రమలను రాష్ట్రా నికి తేకపోగా ఉన్న వాటిని పక్క రాష్ట్రా లకు వెళ్లేలా సాధిం పులకు దిగడం జరిగిం దన్నారు. ఉపాధి బిల్లులు స్వాహా చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ నిధులకు కొద్దిపాటి నిధులు చేసి తమయగా ప్రకటించు కుంటున్నారన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ప్రతిఏటా ?20,000 అందిస్తా మన్నారు. ఇంటిలో ఎంతమంది విద్యార్థు లు ఉన్నా ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తా మన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మేలు కలయికతో రాష్ట్ర భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేర్చేలా ప్రణాళికలు



రూపొం దించి అమలు చేస్తామ న్నారు. ప్రస్తుతం జగనన్న ఎన్నికలలో హిందూపురం పార్ల మెంటు స్థానానికి పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి బి.కే. పార్థసా రథి, ధర్మవరం నియో జకవర్గ శాసనసభ్యుగా పోటీ చేస్తున్న తనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన అనంతరం ప్రథమంగా ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ శు క్రవారం మండల పరిధిలోని కమ్మవారిపల్లి లో వీరనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలు గ్రామాలలో చేప ట్టిన ఎన్నికల ప్రచారా నికి ప్రజల నుండి స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కర ణం ప్రభాకర్, మనో హర్, టిడిపి రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి రమేష్ బాబు, అశ్వర్థ రెడ్డి, మండల ఉపా ధ్యక్షులు సూర్య శేఖర్ రాజు, జనసేన చంద్ర, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు సోమల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా

# ఉట్లమాను పరుష

**-పోటెత్తిన భక్తులు**



**మడకశిర మేజర్ న్యూస్** ప్రముఖ ఆధ్యాత్మిక దేవాల యాల , పర్యాటక కేంద్రం గావిరాజల్లుతూ వస్తున్న నీలకంఠాపురం నీలకంఠేశ్వర సన్నిధిలో సీతారాముల కళ్యాణం తో పాటు మూడు రోజులు పాటు వివిధ కార్యక్ర మాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చివరి రోజైన శుక్రవా రం ఉదయం రథోత్సవ కార్య క్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నేప థ్యంలో సాయంత్రం ఉట్లమా ను పరుష నిర్వహించారు. ఇది ఎంతగానో భక్తులను గగుర్పాటుకు గురి చేస్తూ ఆనందాన్ని కేరింతల్ని పంచుకొంటూ యువత ఉట్లమాను పరిష్రత్రోహిం చడానికి పోటీపడుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించుకు న్నాయి. ఉట్లమాను అధిరోహించడం ఎంతో కష్టమైనటువంటి గగుర్పాటు చేకూర్చే చర్య అలాంటి ఉట్లమానులు అధిరోహించ డానికి యువత పోటీ పడటం విశేషం ఉట్ల మనం పై భాగంలో ఓ వ్యక్తి బురద నీటినీ క్రిందకీ పోస్తూ ఉంటే అధిరోహించడం మరింత కష్టంగా ఉంటుంది. కానీ జాతరలో నీలకంఠేశ్వరుని నామస్మరణ చేస్తూ ఉట్లను అధిరోహించి ఉట్లమానుకు కట్టిన టెంకాయలను క్రిందికి లాగే వేయడంతో ఈ జాతర ముగుస్తుంది. ఈ జాతరను తిలకించడానికి గోవిందాపు రం ,గంగల వాయి పాల్యం గ్రామాల నుంచి అనేకమంది భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో రఘువీరారెడ్డి భార్య సునీత దంపతులు ఇద్దరు పాల్గొని ప్రజల మధ్యన తిలకించారు.



# దౌర్జన్యాలు పోవాలంటే సత్యకుమార్ గెలవాలి

**-బీసీల ఐక్యత చాటుదాం సత్యకుమార్ ను అసెంబ్లీకి పంపుదాం**
**-ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారంలో తెదేపా శ్రేణులు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరంలో భూ కబ్జాలు అవినీతి దౌర్జన్యాలు పోవాలంటే ఎన్ డి ఏ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి బీసీలకు చెందిన సత్య కుమార్ యాదవ్ కమలం గుర్తుకు, ఎంపీగా టిడిపి తరపున పోటీ చేస్తున్న బీకే పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టిడిపి శ్రేణులు పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారి ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పట్టణంలో గల 29,30,31,32 కి సంబంధించిన వార్డు నాయకులు కార్యకర్తలు సుందరయ్యనగర్,దుర్గా నగర్,గిర్రాజుకాలనీ, సత్యసాయినగర్ లలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోసం ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వార్డులలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారధి ని, ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిసి నాయకుడు సత్యకుమార్ యాదవ్ ని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని తెదేపా శ్రేణులు ఇంటింటికి వెళ్లి పార్టీ గుర్తులతో కూడిన కరపత్రాలను అందించి ఓటర్లను అభ్యర్థించారు. ఆయా వార్డులలో గల ప్రజలు కాలనీలలో గల సమస్యలపై తెదేపా నాయకులు ముందు ఏకరువు పెట్టారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో కరెంటు చార్జీలను ఏకంగా 9 సార్లు దాదాపు 300? శాతం పెంచిందని,అదేవిధంగా ఇంటి గుత్తలు 5 సార్లు దాదాపు 75% శాతం పెంచి సామాన్య మానవుడు రాష్ట్రంలో జీవించాలంటే బ్రతుకు దుర్లభంగా తయారయ్యే విధంగా వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడిందని అందువల్ల వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటర్లను కోరారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గంలో భూకబ్జాలు,దౌర్జన్యాలు అవినీతి,ఇసుక మాఫియా పూర్తిగా నిర్మూలించాలంటే ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని తెదేపా నాయకులు కోరారు. నరేంద్ర మోడీ,చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడబోయే ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతి విద్యార్థులకు యువగళం నిధి ద్వారా నిరుద్యోగ భృతి కింద ప్రతినెల 3 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నదాత పథకం ద్వారా రైతు పాస్ బుక్కు ఉన్న ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు రైతు అకౌంట్ లోకి జమలు చేయడం జరుగుతుందని తెదేపా నాయకులు సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# గోనుగుంట్లను గెలిపిద్దాం.. ధర్మవరం అభివృద్ధికి తోడ్పడుదాం

**-చిలకం సూర్య నారాయణరెడ్డి**



**ధర్మవరం మేజర్ న్యూస్..** ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం అసెంబ్లీకి ఇండిపెండెంట్గా పోటీ చేస్తుండడం వల్ల మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గోనుగుంట్ల అనుచరుడు చిలకం సూర్యనారాయణ రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని కునూతూరు, రాంపురం తదితరు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనుగుంట్ల సూర్యనారాయణ ఎమ్మెల్యేగా పనిచేసిన ఐదేళ్ల కాలంలో ధర్మవరాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే తానున్నానంటూ ముందుకు వస్తూ పార్టీ సాయం అందిస్తూ భరోసా ఇచ్చే నాయకుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనని గెలిపిస్తే ధర్మవరం అభివృద్ధికి మరింత తోడ్పడు అందించడానికి వీలవుతుందన్నారు. 2014- 2019 సంవత్సరంలో గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మారానికి హంద్రీనీవా ద్వారా సాగు తాగునీరు అందించి రైతు ప్రజలకు నీటి సమస్యను తీర్చారన్నారు. ఈ కార్యక్రమంలో అప్ప స్వామి, లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ రెడ్డి, గోపాల్, భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది మళ్ళీ

# వైఎస్సార్సీపీ ప్రభుత్వమే

**గుమ్మగట్ట మేజర్ న్యూస్ :** శుక్రవారం గుమ్మగట్ట మండలంలో కోనాపురం గ్రామంలో బీసీ కాలనీ నుండి ఎస్సీ కాలనీ వరకు తాళక్కెర వీరభద్ర రెడ్డి, స్థానిక సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ పద్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని మళ్ళీ రాబోయేది వైస్సార్సీపీ ప్రభుత్వమేనని వైస్సార్సీపీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గోవింద్ రెడ్డి తనయుడు విశ్వేశ్వరరెడ్డికి అన్నారు. ముందుగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. యువత పూల వర్షం కురిపించారు. అనంతరం ఆయన గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఒకవైపు సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సుపరిపాలన అందిస్తుంటే మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కై దోచుకోవడానికి చూస్తున్నాయని మండిపడ్డారు. వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాకి ప్రజల కష్టాలు తొలగాయని వివరించారు. 3 లక్షల 70 వేల కోట్ల రూపాయలు ప్రజల అకౌంట్లలో నేరుగా జమ చేసారని చెప్పారు. ఒక్క చీకులగురికి గ్రామానికే ఈ నాలుగేళ్ళలో 25 కోట్ల రూపాయలు లబ్ది కలిగిందని వెల్లడించారు. సీఎం జగన్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, అనేక గ్రామాలకు రోడ్లు నిర్మించామని చెప్పారు. ప్రజలు కూడా అన్నింటినీ చూడాలని నాడు రైతు, డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిన చంద్రబాబు కావాలో లేక మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను 33 శాతం అమలు చేసిన జగన్ కావాలో నిర్ణయించుకోవాలని కోరారు. తర్వాత ఇంటింటికి వెళ్ళి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా మెట్టు గోవింద్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి గా శంకర్ నారాయణను ఆశీర్వదించాలని విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఆర్ కొత్తపల్లి, సత్తిరెడ్డి, నేత్రపల్లి కాంతారెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, కోనాపూర్ ఈశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వన్నప్ప, బేలోడు రామాంజనేయులు, వీరాపురం సుధాకర్ రెడ్డి, ఈరన్న, రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ ఎల్ బిజెపి గోవిందు, వన్నూరు స్వామి, హనుమంతప్ప, మహేష్, గుమ్మగట్ట మాజీ సర్పంచ్ చిత్ర శేఖర్, రాఘవేంద్ర రెడ్డి, ఉమేష్ రెడ్డి, చాకలి మల్లికార్జున, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లి తండాకు

# తారు రోడ్డు వేసి మీ ఊరికి వచ్చా..

**-మాటిచ్చాం... పనిచేశాం... కావున వైఎస్ఆర్సిపి కి ఓటు వేయండి**
**-విజయ సంకల్ప యాత్రలో వైయస్ఆర్సీపీ జోనల్ ఇన్చార్జ్ ప్రణయ రెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గత 2019 సంవత్సరంలో ఎన్నికల్లో చెప్పిన విధంగా బ్రాహ్మణపల్లి తండాకు తారు రోడ్డు వేసి మీ ఊరికి వస్తాను అని మాట ఇచ్చి మాట నిలుపుకొని ఈరోజు బ్రాహ్మణపల్లి గ్రామానికి వచ్చానని విజయ సంకల్ప యాత్రలో వైఎస్సార్సీపీ జోనల్ ఇన్చార్జ్ ప్రణయ్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా, రామనేపల్లి గ్రామంలో శుక్రవారం చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో పాల్గొని మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం లో ఒక లక్ష 3వేల200 ఇల్లు ఉంటే అందులో జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వచ్చిన ఇల్లు 83,800 ఉన్నాయని ఐదు సంవత్సరాలలో సంక్షేమ పథకాలు వారికి అందాయని ఆ ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వందే అన్నారు అంతేకాక జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లో జమ చేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అనీ దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి సంక్షేమ పథకాలు నేరుగా ఖాతాలో జమ పడిన రాష్ట్రాలు లేవన్నారు. టిడిపి పార్టీవారు చేసిన పనితో అవ్వ తాతలకు ఇంటికి పింఛన్లు రాకుండా చేశారన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే పయ్యావుల కేశవ్ కావాలన్నా, ప్రజల్లో మధ్య ఉన్న విశ్వ కావాలని మీరే తెలుసుకొని ఓటు వేయాలన్నారు. బ్రాహ్మణపల్లి తండాలో చెప్పిన విధంగా తారు రోడ్డు వేసి బ్రాహ్మణపల్లి తండాకు ఈరోజు పోతున్నానన్నారు. అలాగే మరల వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపిస్తే బ్రాహ్మణపల్లి చెరువుకు నీరు ఇచ్చిన తర్వాత బ్రాహ్మణపల్లికి వస్తానని మాట ఇచ్చారు, కావున ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి కి ఒక ఓటు, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ కు ఒక ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వైసిపి పార్టీని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సుంకలమ్మ అవ్వ రథోత్సవం



**- పాల్గోన్న వై విశ్వేశ్వరరెడ్డి**

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలో కొలువైన శ్రీ సుంకలమ్మ అవ్వ నూతన రథోత్సవం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వరరెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ పూజారులు వై విశ్వేశ్వరరెడ్డికి ప్రత్యేక పూజలు అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వతో పాటు సిపి వీరన్న, కరణం భీమిరెడ్డి, భరత్ రెడ్డి, దేశాయ్ సిద్ధార్థ, సుంకన్న తదితరులు పాల్గోన్నారు.

## వైయస్ షర్మిల ప్రచార సభకు

# తరలివచ్చిన ప్రజానీకానికి ధన్యవాదములు

**- వై మధుసూదన్ రెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ న్యాయ యాత్ర రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రచార సభకు హాజరైన అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు, కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎం నాయకులకు ఇండియా కూటమి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి వైఎస్ షర్మిల ప్రచార సభకు హాజరై సమావేశాన్ని దిగ్విజయం చేసిన అశేష జనవాహిని కి రుణపడి ఉంటానన్నారు. ముఖ్యంగా సమావేశానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడం, ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడటం ఊహించని పరిణామమని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణీత సమయము కన్నా మూడు గంటలు ఆలస్యంగా షర్మిల ప్రచార సభకు హాజరయ్యారని, అయినా హాజరైన జనం ఓపికతో వేచి ఉండి ఇండియా కూటమి ప్రచార సభను దిగ్విజయం చేసినట్లు హర్షం వ్యక్తం చేశారు. వైయస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని, రాష్ట్రంలో మెజార్టీ అభ్యర్థులు గెలవడమే లక్ష్యంగా ఇండియాకుటమి ఎన్నికల సమరంలో తమ వంతు పాత్ర పోషిస్తుందని వై మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# కణేకల్లులో ప్రజాగళం దృశ్యమాలిక



## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ధనియాని చెరువు పంచాయతీ ముళ్ళ వారిపల్లెలో జరిగిన వివాహ వేడుకలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంక ట్రప్రసాద్ పాల్గొన్నారు నూతన వధూవ రులను ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఆశీర్వదించారు. రైస్ మిల్ ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రైస్ మిల్ ను ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రారంభిం చారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే పార్టీ కందికుంట సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరగా కందికుంట వెంకట ప్రసాద్ వారికి కండు. వా కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనం తరం వారు మాట్లాడు తూ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన వారిని పార్టీ ఎల్లవేళలా గుర్తుపెట్టు కుంటుందని తెలి పారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, శ్రీరాములు నాయుడు, వంకమద్ది నరసిం హులు, గంగిరెడ్డి, బాలాజీ ,చిన్న సాని సుధాకర్ రెడ్డి, ప్రకాష్ , కళ్యాణ్, శ్రీనివాస్ యాదవ్, నాయకులు కార్యకర్తలు అభి మానులు పాల్గొన్నారు.

## టిడిపికి మద్దతు తెలిపిన మధు నాయక్



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ తోనే గిరిజనులు అభి వృద్ధి సాధ్యమని, గిరి జన విద్యార్థి హక్కుల పోరాట సమితి రాయ లసీమ జిల్లాల అధ్యక్షు డు ఆర్ మధు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం నల్లమాడ మండలంలో పర్య టించి విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజనుల ఓటు బ్యాంకు గెలిచి గిరిజనులకు సంబం ధించిన 25 పథకాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొ న్నారు. గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు రాంప్రసాద్ రాంప్రసాద్ నాయక్ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటి స్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభు త్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీవ్ర అన్యాయం చేసిం దన్నారు. ఇప్పటికైనా గిరిజన ఒక తాటి మీద వచ్చి టిడిపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి చేసు కొని టిడిపి జనసేన బిజెపి ఓటేసి గెలిపిం చాలని ప్రజలను కోరారు. రాష్ట్ర వ్యాప్తం గా ఎమ్మెల్యేలకు ఎంపీలకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ గిరిజనులకు మేలు చేకూరుతుందని అందువలన ఆ పార్టీకి గిరిజనులందరూ మద్దతు ప్రకటించి ఓటు ద్వారా వైకాపాకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యువత మేలుకో ఓటు హక్కుతో బంగారు భవితకు బాటలు వేసుకో



సత్య సాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: 2024 లో రానున్న సార్వత్రిక ఎన్నికలలో యువత ఆలోచించి ఓటు వేసి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని భారత చైతన్య యోజన పార్టీ కార్యదర్శి శివకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఓటు హక్కు అనేది ఒక వజ్రాయుధమని ఓటు హక్కుతోనే ప్రభుత్వాన్ని శాసించవచ్చని పేర్కొన్నారు. అలాగే నూతనంగా ఓటు హక్కు పొందిన 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు అనే ఆయుధంతో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకొని బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. నాలుగేళ్లకు ఒకసారి వచ్చే ఓటు అనేది రాజకీయ నాయకులు ఇచ్చే నోటికి అమ్ముడు పోకూడదని కోరారు. జీవనోపాధి రీత్యా ఇతర రాష్ట్రాల్లో ఉన్న యువత మేలుకొని ఓటు అనే ఆయుధంతో వచ్చే ఎన్నికలలో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మానవ మనుగడకు ఉపయోగపడే విద్య, వైద్యం, ఉపాధి, తదితర అంశాలు ఏ ప్రభుత్వం అయితే మానవ వనరులకు కల్పిస్తుందో అలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి అన్నారు. మనం వినియోగించే ఓటు మన తలరాతనే గాక భవిష్యత్తు తలరాతను కూడా మార్చే విధంగా ఉండాలని తెలిపారు.

## ముస్లింలతో ములాఖత్ అయిన గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి శుక్రవారం నమాజు సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని నూరాని మసీదుకి విచ్చేసి ముస్లిం సోదరులతో ములాఖత్ చేసి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్కన గారి గుణశేఖర్, చిప్పగిరి ప్రతాప్, కసాపురం దేవేంద్ర రామన్నఫ్రూట్ మస్తాన్, మెకానిక్ మస్తాన్, బిల్వ మస్తాన్, ఆటో ఖాజా, ఫజ్లు, ఆమ్లెఫ్ సలీం, మరియు టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.



# తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు వైఎస్ఆర్సీపిలో చేరిక

### కండువా వేసి ఆహ్వానించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్, మాజీ ఎమ్మెల్యే అత్తార్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన తెలుగు యువ త జిల్లా అధ్యక్షుడు షేక్ బాబ్ జాన్ శుక్ర వారం తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. ఆయన తోపాటు మరో వందమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేర గా.. వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, హిందూ పురం పార్లమెంట్ పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాషాలు కండువా వేసి పార్టీలకు సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా బాబ్జాన్ మాట్లాడుతూ గత పది సంవత్సరా లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులపై చేసిన విమర్శ లకు ప్రతి ఒక్కరికి క్షమాపణలు చెబు తున్నన్నారు. తెలుగుదేశం పార్టీలోని అవకాశాలను వదు లుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేర డానికి గల కారణాలతో పాటు ఇందుకు సంబంధించిన మరిన్ని విషయాలు త్వరలో పత్రికాముఖంగా తెలియజేస్తాను అని తెలిపారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు డంకా మోగించడం ఖాయ న్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మబ్బు లు మాట్లాడుతూ తెలుగు యువత అధ్య క్షుడు షేక్ బాబ్జాన్ తో పాటు వారి అనుచ రులు అందరిని పార్టీ లోకి సాదరంగా ఆహ్వా నం పలికినట్లు తెలి పారు. ప్రజాదారణ కలిగిన జననేత జగన న్న పై హత్యాయత్నం చేయడం దుర్మార్గమని ఎట్టి పరిస్థితులను ఆయనను ముఖ్య మంత్రిగా చేసుకోవాల న్న కోరికతో పార్టీలో చేరిన బాబ్జాన్ వారి అనుచరులకు అభినం దనలు తెలియజేశారు.బాబ్జామ్ తో పాటు ఆయన అనుచరులం దరూ రాబోయే ఎన్ని కలలో పార్టీ అభివృ ద్ధితోపాటు నా విజ యానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాననీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఎస్ ఎం డి ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి నాయ కులు పరికి సాధిక్ భాషా, పట్టణ కౌన్సి లర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### -రూరల్ సీఐ వెంకటేశ్వర్లు - ఫ్యాక్షన్ గ్రామాలలో పోలీస్ కవాతు



తనకల్లు, మేజర్ న్యూస్ : త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్క రూ ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కదిరి రూరల్ సీఐ వెంక టేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొక్కంటి చెక్కవా రిపల్లి, కొర్తికోట ఫ్యాక్ష న్ గ్రామాలలో శుక్రవారం కదిరి రూరల్ సిఐ వెంక టేశ్వర్లు, ఎస్సై ధరణి బాబు, బిఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది శుక్ర వారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా జాగ్రత్తగా ఉండాల ని ఎటువంటి గొడవలు, ఘర్షణలకు తావు లేకుండా ఉండాల ని అలా కాదని ఏదైనా అసాంఘిక అసం ఘటిత కార్యక్రమా లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్య క్రమంలో పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మళ్లీ మీరే కావాలి

### వైసీపీ యూత్ నాయకులు ఆసిఫ్

### పెనుకొండ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



అనంతపురం విద్య, క్రైం, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే గా అనంత వెంకటరామిరెడ్డిలు మళ్లీ గెలవాలని వైసీపీ యూత్ నాయకులు ఆసిఫ్ శుక్రవారం పెనుకొండలోని బాబాఫక్రుద్దీన్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా దర్గాలో చదివింపులు, దువా చేశారు. యూత్ నాయకులు ఆసిఫ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం 4 శాతం రిజర్వేషన్ కల్పించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన అడుగు జాడల్లోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అలాగే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం అర్బన్ నియోజకవర్గం రూపురేఖలు మార్చారన్నారు. దాదాపు వెయ్యి కోట్లకు పైగా అనంత అభివృద్ధి కోసం ఖర్చు చేశారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బతుకులు బాగుపడాలంటే మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చేలా చూడాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టినట్లు వైసీపీ యూత్ నాయకులు ఆసిఫ్ తెలిపారు.



## వడదెబ్బ ప్రాణాంతకం... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా వేసవి ఎండలు మండిపోతున్నాయని, వడదెబ్బ ప్రాణాంతకమని, వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్, సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఆమిద్యాల, నేరమెట్ల గ్రామాల ప్రజలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఉపాధి కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతు కూలీలు, ప్రజలు వడదెబ్బ సోకకుండా అనుసరించాల్సిన జాగ్రత్తలు గురించి వైద్యాధికారి దిశా నిర్దేశం చేశారు. ఎండ తీవ్రతకు వడ దెబ్బ తగిలితే ప్రాణాపాయం జరగవచ్చని అందుకే ప్రజలందరూ అప్రమత్తత పాటించాలని తెలిపారు. తప్పనిసరిగా బయటికి వెళ్ళవలసి వస్తే కాటన్ దుస్తులు ధరించాలని, అదేవిధంగా గొడుగు లు వాడాలని, తలకు టోపీలు ధరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నల్లటి దుస్తులు ధరించరాదని చెప్పారు. మంచినీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎక్కువగా ప్రతి ఒక్కరు మజ్జిగ, బార్లీ, తాగునీరు తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బ తగిలినట్లు సూచనలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశంలో సేద తీరాలని, ఆలస్యం చేయకుండా వైద్యం కోసం దగ్గర లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు సంప్రదించాలని దిశా నిర్దేశం చేశారు. ఉపాధి కూలీలకు తాగు నీటి సౌకర్యం, నీడ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల్లో లభించే ఓఆర్ఎస్ పాకెట్లను వినియోగం చేసుకోవాలన్నారు. నెరమెట్ల గ్రామంలో సిహెచ్ఓ నాగ సురేఖ, ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్తలు వడదెబ్బ పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, సి హెచ్ ఓ భారతి, ఏఎన్ఎం కోమల, సిఓ భగవాన్ దాస్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుమ్మనూరు జయరాంను మర్యాదపూర్వకంగా కలిసిన పాతకొత్తచెరువు టిడిపి కార్యకర్తలు

### మొబైల్ స్టిక్కర్లను ఆవిష్కరించిన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం స్వగృహం నందు మరియు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి స్వగృహం నందు పాతకొత్త చెరువు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి మొబైల్ స్టిక్కర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబులేష్, దంచర్ల కసాపురం దేవేంద్ర రామన్న రవి, కొండ శ్రీనివాసులు, ములకలపెంట చిన్న రాయుడు, దంచర్ల నరసింహులు మరియు తదితులు పాల్గొన్నారు.

## రైతన్నల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళుతాం

- బిసివై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం రైతన్నల కష్టాలను చూసి చలించిపోయి రాయదుర్గం రైతు రక్షణ వేదికను ఏర్పాటు చేసి రైతన్నల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళుతున్న తనను గుర్తించి రైతు పక్షపాత పార్టీ అయిన భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తరుపున రాయదుర్గం నియోజకవర్గ శాసనసభ్యత్వానికి పోటీ చేసేందుకు అర్హుడిగా గుర్తించి నన్ను ప్రోత్సహించి రాయదుర్గం శాసనసభ నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు పార్టీ ప్రముఖులు, పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ కి నా మనస్పూర్వక ధన్యవాదాలు అని రాయదుర్గం బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం రైతుల అభివృద్ధి లక్ష్యంగా, వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా, ప్రత్యేకించి రాయదుర్గం పట్టణ ప్రజలందరికి ప్రతి రోజు త్రాగు నీరు అందించడమే కాకుండా రైతులకు తాగు, సాగునీటి సాధనే లక్ష్యంగా ముందుకి వెళ్తానని అలాగే రాయదుర్గం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి అనంతకు లేదు

**రాష్ట్రంలో టిడిపి అధికారం సాధిస్తుంది**

**చంద్రబాబును కుప్పంలో ఓడిచండం కాదు**

**పులివెందులలో మీ పొద్దు మునిగింది చూసుకోండి**



**ఎమ్మెల్యే అనంత వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన దగ్గుపాటి ప్రసాద్**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : టీడీపీ అధినేత చంద్రబాబుని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి లేదని అనంతపురం అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే అనంత చంద్రబాబు చేసిన వ్యాఖ్యల మీద దగ్గుపాటి తీవ్రంగా స్పందించారు. తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును కుప్పంలో ఓడించడం కాదని.. ముందు పులివెందులలో మీ పొద్దు మునిగింది చూసుకోవాలని చురకలంటించారు. చంద్రబాబు మూడు సార్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా పని చేశారని.. ఆయన రాష్ట్రానికి ఎంత సేవ చేశారన్నది చూసుకోవాలన్నారు. అనంతపురంలో మీరు నాలుగు సార్లు ఎంపీగాను, ఒకసారి ఎమ్మెల్యేగా, మీ తండ్రి రెండు సార్లు ఎంపీగా పని చేసినా.. జిల్లా చేసిందేంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మేము పొత్తు పెట్టుకున్నామని.. ఇది ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. కూటమి కలయికతో మీలో వణుకు మొదలైందని అందుకే స్థాయి మరచి చంద్రబాబు గురించి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 25ఎంపీలను ఇస్తే ప్రత్యేక హెూదా తెస్తా, కడప ఉక్కు పరిశ్రమ తీసుకొస్తా అని ప్రగల్భాలు పలికారు.. మరి ఈ ఐదేళ్లలో ఏం చేశారని నిలదీశారు. అందుకే మీ సొంత గడ్డ కడపలోనే జగన్ చెల్లెల్లు సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నారన్నారు. ఈఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని.. కూటమి ప్రభుత్వం రాబోతోందని దగ్గుపాటి అన్నారు. మరోసారి చంద్రబాబు గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేలేదని దగ్గుపాటి హెచ్చరించారు.

## బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన చిందనూరు నాగరాజు



**రాయదుర్గం, మేజర్ న్యూస్** : రాయదుర్గం పట్టణం నందు శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు వినాయక సర్కిల్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ సమర్పించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం నందు మన బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ఆకర్షించి రోజురోజుకు మద్దతు తెలుపుతున్నారు. ఈ రోజు కూడా చాలా మంది వచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చిందనూరు నాగరాజు మాట్లాడుతూ రాయదుర్గం నందు మా బహుజన సమాజ్ పార్టీ మద్దతుదారులు రోజురోజుకు పెరుగుతున్నారని, ముఖ్యంగా రాయదుర్గం పట్టణం నందు నీటి సమస్యను ఇప్పటివరకు ఉన్న ఎమ్మెల్యేలు పూర్తిగా పరిష్కారం చేయలేకపోయారన్నారు. ఒక ఎమ్మెల్యే ఏమో మంత్రిగా కూడా పనిచేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఎన్నో గొప్పలు పలికారు కానీ రాయదుర్గం పట్టణ వాసులకు నీటి సమస్య తీర్చుటలో విఫలమయ్యారు. జిల్లా అధ్యక్షులున్న నాగభూషణం మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గానికి బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రతి ఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాయదుర్గంలో నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్య తీరాలంటే బహుజనుల తరఫున అసెంబ్లీలో గలము విప్పి మన రాయదుర్గ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయడానికి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారు. మన నాగరాజుకి ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారికి ఓటు అడిగే హక్కు నైతిక విలువలు కూడా వాళ్ళకి లేవు అని ఘాటుగా విమర్శించారు. బహుజన సమాజ్ పార్టీకి రాయదుర్గం నియోజకవర్గం ప్రజలను సేవ చేయుటకు నాకు అవకాశం ఇవ్వాలని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటర్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం, రాయదుర్గం నియోజకవర్గం ఇన్చార్జి ఉల్లిగప్ప, రాయదుర్గం పట్టణం అధ్యక్షులు జి నాగరాజు, కనేకల్ మండల అధ్యక్షులు మల్లికార్జున, బొమ్మనహాళ్ అధ్యక్షురాలు శాఖమ్మ, హిరేహాల్ మండలం అధ్యక్షులు ఎర్రిస్వామి, రాయదుర్గం మండల అధ్యక్షులు రాజు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## చంద్రబాబుతోనే రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర మేజర్ న్యూస్** : నారా చంద్రబాబు నాయుడుతోని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని కావున జరగబోవు శాసనసభ ఎన్నిక ల్లో ఆయనను ముఖ్యమం త్రిగా చేసుకోవాల్సిన బాధ్య త పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరి పై ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి తెలుగు తమ్ము ళ్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం బాలాజీ నగర్ లో ఆయన నివాసముంటున్న ఇంటికి పార్టీ అభ్యర్థిని అధి ష్టానం మార్చిందని పత్రికల్లో, ప్రసార మాధ్యమం లో రావ డాన్ని చూసి తెలుసుకున్న తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంతో తమ అధినేత గుండుమలను కలిసేందుకు విశేష సంఖ్యలో తరలి వచ్చా రు.తమ్ముళ్లు తాకిడితో గుండుమల నివాసం కిక్కిరిసి పోయింది.తనను ఆత్మీయం గా, పలకరించేందుకు తరలివచ్చిన తమ్ముళ్ళతో మాట్లాడుతూ మీ మనోభావా లను అధిష్టానం గుర్తెరిగి, విశ్వసిస్తూ అభ్యర్థిని మార్పుకు దిగివచ్చిందని ఆయన పేర్కొంటుండగా ఒక్కసారిగా పార్టీ శ్రేణుల ఈలలతో నివాసం మారుమ్రోగింది.గురువారం రాత్రి అధిష్టానం నుండి మడకశిర నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెస్ రాజును ఖరారు చేసినట్లు సంకేతాలు అందాయని , అభ్యర్థితం ఖరారు చేసే బి ఫారం అందుకొని ఇక్కడికి రాను న్నారని ఆయన తమ్ముళ్ల హర్షధ్వనుల నడుమ పేర్కొన్నారు.మన ప్రాంతానికి మనకు మంచి రోజులు రాగున్నాయని ఇందుకు నిదర్శనమే మన ప్రాంతానికి పార్టీ అభ్యర్థిగా ఎమ్మెస్ రాజు వస్తున్నాడని తెలిపారు. ఇకనుండి ప్రతి ఒక్కరు వర్గ విభేదాలను పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా కలగలుపు కుంటూ ఎమ్మెస్ రాజు గెలుపుకు కార్యోను ముకులు కావాలని పిలుపునిచ్చారు రాష్ట్రవ్యాప్తంగా కూటములు పార్టీకి అనుకూలంగా పవనాలు వీస్తున్నాయని మరోపక్క ప్రజలు పొత్తుల పార్టీకి పట్టం పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.క్షేత్రస్థాయిలో పార్టీ ఏదైనా ఫిరాయించవచ్చే వారిని ఆత్మీయంగా స్వాగత స్తూ పార్టీలో చేర్చుకుంటూ ఎమ్మెస్ రాజు గెలుపుకు నాంది పలకాలన్నారు. రెండు రోజుల్లో మారిన కొత్త అభ్యర్థి ఎమ్మెస్ రాజు మడకశిర కు రానున్నారని తీపి కబురందించారు.నియోజకవర్గ వ్యాప్తంగా అభ్యర్థి ఎమ్మెస్ రాజు గెలుపుకు శక్తివంచలు లేకుండా పాటుపడి గెలిపించి గెలిపించి శాసనసభకు ఎమ్మెల్యేగా పంపి అది స్థానం అధినేత చంద్రబాబుకు బహుమతిగా ఇద్దామని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి అన్నారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,మాజీ ఎమ్మెల్సీ 'గుండుమల సోదరుడు,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు న్యాయవాది రాధాకృష్ణ,పార్టీ పట్టణ గ్రామీణ కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షుడు భక్తర్ , అగళి జడ్పిటిసిఉమేష్,మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, నియోజకవర్గ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రానికి అన్ని సదుపాయాలు కల్పిస్తాం

**ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా శెట్టూరు మండల కంద్రంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, సోదరి రాధామాధవి, కుమార్తె చరిత, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం గ్రామాలకు కాకుండా మండల కేంద్రాల్లో ఏ ఒక్క సదుపాయలు కల్పించలేదని, మండల కేంద్రంలో డ్రైనేజిలు, సీసీ రైడ్లు, తాగు నీరు, వీధి బల్బులు కూడా వేయించకుండా ఉన్నారంటే మరి గ్రామాల పరిస్థితి ఇంకెలా ఉంటుందో అర్థం చేసుకోవాలని, ఒక్క తెలుగుదేశం పార్టీతో మాత్రమే గ్రామాల అభివృద్ధి, వాటితో పాటు మండల కేంద్రాల అభివృద్ధి సాధ్యమవుతుందని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మండల కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరామ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు గోవింద రెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ : శ్రీరామనవమి రథోత్సవ కార్యక్రమంలో రాయదుర్గం** వైసీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి గోడేసలపల్లి గ్రామంలో పాల్గొన్నారు. శ్రీరాముని ఆలయంలో రాయదుర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం లో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీరామ దేవాలయంలోని ప్రత్యేక పూజలు చేశానన్నారు.అనంతరం గోడిసిలపల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ ఎం వన్నూరు స్వామి, జాజురకల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కళ్లెం సురేష్, రవీంద్ర రెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా కార్యక్రమాల్లో మెట్టు విశ్వనాథ రెడ్డి

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రజల నమ్మకం పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి తనయుడు, యువ నాయకుడు కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడుతున్న మెట్టు విశ్వనాథరెడ్డి గురువారం గుమ్మగట్ట మండలం కేపీ కుంట నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథ్ రెడ్డికి ఆయా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల బతుకులు బాగుపడతాయని తప్పకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరుతూ ఆప్యాయంగా పలకరిస్తూ నియోజకవర్గ ప్రజలు కోసం మెట్టు కుటుంబం ఎప్పటికీ సాయం చేయడంలో ముందుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట కె పి కుంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ పార్టీ నాయకులు కాంట్రాక్టర్స్ నేత్ర పల్లి క్లాస్ వన్ కాంతారెడ్డి, ఆర్ కొత్తపల్లి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, కోనాపురం ఈశ్వర్ రెడ్డి, శివ బి టి పి మోహన్ రెడ్డి, విజయ రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, సర్పంచ్ జయమ్మ, ఎంపిటిసి పద్మ, మోహన్ రెడ్డి, ఎంపీపీ భవాని, గుమ్మగట్ట మాజీ సర్పంచ్ చిత్ర శేఖర రాఘవేంద్ర రెడ్డి, ఉమేష్ రెడ్డి, చాకలి మల్లికార్జున ఈరన్న, మాజీ జెడ్పిటిసి వన్నప్ప, బేలోడు రామాంజనేయులు, బీటీపీ గోవిందు, కేఎం రాజు, హనుమంతప్ప వన్నూరు స్వామి, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రజాస్వామ్యం, సంక్షేమంతో కూడిన ప్రభుత్వం అందజేయాలని మూడు పార్టీలు కలిశాయి



### రోడ్ షోలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రజలకు ప్రజాస్వామ్యం, సంక్షేమతో కూడిన ప్రభుత్వం అందించాలని మూడు (బిజెపి జనసేన టిడిపి) పార్టీలకమయ్యాయని పయ్యావుల కేశవ్ తెలిపారు తెలిపారు. శుక్రవారం బెలుగుప్ప మండలంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో దుద్దేకుంట గ్రామంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న ఎన్నికల అతి కీలకమైనవి అని, దేశంలో మోడీ ఎదురులేని నాయకుడని అలాంటి నాయకుడు టిడిపి జనసేనతో ఎందుకు పొత్తు పెట్టుకుంటాడని అతనికేమైనా తక్కువ సీట్లు వస్తాయ అని పొత్తు పెట్టుకున్నాడా లేదు ఎందుకంటే వైయస్సార్సీపి పార్టీ ఓడిపోయే పార్టీ అని అందువలన టిడిపి, జన సేనతో పొత్తు పెట్టుకున్నాడని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్రంలో అర్హత ఉన్నప్రతి కుటుంబానికి 1,22,000 రూపాయలు అందిస్తామన్నారు. అందులో భాగంగా మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి 15000 రూపాయలు, ఇంటిలో ఎంతమంది చదువుకుంటూ ఉంటే వారందరికీ ఇస్తామన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. వైయస్సార్సీపీ ప్రభుత్వంలో అధిక ధరలతో పేదల పడుతున్న కష్టాలను తెలుసుకొని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరలు తగ్గిస్తామని, ప్రజలు పడుతున్న కష్టాలను తీరుస్తామన్నారు. కావున టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ కి ఒక ఓటు, పార్లమెంట్ అభ్యర్థి అయిన అంబిక లక్ష్మీనారాయణకు ఒక ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## సీపీఐని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరిక

### ఎమ్మెల్యే అనంత సమక్షంలో చేరిన సీపీఐ కీలక నేతలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం నియోజకవర్గం లోని రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు కాలనీలో సీపీఐకి భారీ షాక్ తగిలింది. ఇన్నాళ్లూ ఆ పార్టీలో కీలకంగా ఉన్న నేతలు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో ఆయన స్వగృహం వద్ద దాదాపు 100 కుటుంబాలు వైసీపీ కండువా వేసుకున్నారు. చంద్రబాబు నగర్ సీపీఐ శాఖ కార్యదర్శి పెనకచర్ల బాలయ్య, పాలచెర్ల రవికుమార్, సహాయ కార్యదర్శులు రామదాసు, రామకృష్ణ, సాదిక్‌వలి, సీపీఐ శాఖ కార్యవర్గ సభ్యులు, మహిళా సమాఖ్య సభ్యులు పెద్ద ఎత్తున వైసీపీలో చేరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, పేదల జీవితాలు బాగుపడాలంటే మరోసారి వైసీపీ అధికారంలోకి రావాలని నాయకులు తెలిపారు. అనంతపురం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందని, నగరానికి దీటుగా పంచాయతీలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడం కోసం పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ నిత్యం పేదల పక్షాన నిలుస్తూ వారి సమస్యల కోసం పోరాటం చేసే నాయకులు వైసీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, వైసీపీ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, గోవిందరెడ్డి, సాదిక్, వెంకటేష్ నాయక్, రాజు నాయక్, విజయ్, తిరుపతినాయుడు, ఆది నాయక్, మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వైసీపీలో చేరికల జోష్

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అంతపురం అర్బన్ నియోజక వర్గంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పెద్ద ఎత్తున పలు పార్టీల నుండి వైసీపీలో చేరుతుండడంతో వైసీపీలో జోష్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, అనంతపురం అర్బన్ లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యం లో నగరంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై రోజురోజుకు పెద్ద ఎత్తున పలు పార్టీల నుండి వైసీపీలో చేరుతున్నారు. అందులో భాగంగానే అనంతపురం నగరంలోని ఆదర్శ నగర్ లో చిట్రా నాగేంద్ర తన మిత్రులతో కలసి శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, వైసీపీ డిప్యూటీ రీజినల్ కో ఆర్డినేటర్ రాగే పరశురాం, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, వైస్ ఛైర్మన్ ఓబిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్లు కమల్ భూషణ్, సంపంగి రామాంజనేయులు, నాయకులు రాజారెడ్డి, నాగార్జున రెడ్డి, పోతుల య్య, శీనా, మున్వర్ బాషా, రియాజ్, గంగాధర్ తోపాటు పార్టీలో చేరిన. చిట్రా నాగేంద్రతో పాటు వారి మిత్ర బృందం జాఫర్, ఆదినారాయణ, ఇర్ఫాన్, షబ్బీర్, భాను ప్రసాద్, ఇషాక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ లో చేరిన వార్డ్ మెంబర్.

అనంతపురం అర్బన్ పరిధిలోని రామకృష్ణ కాలనీ టిడిపి వార్డ్ మెంబర్ వేణుగోపాల్, నాయకులు ఓబులేసు, పీరా లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైయస్సార్ సీపీ లోకి చేరారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పని చేయాలని సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు.





## బీటీపిలో మెట్టు విశ్వనాథ రెడ్డి పర్యటన

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** శుక్రవారం గుమ్మగట్ట మండలం బీటీపీ గ్రామంలో బిసి కాలనీ నుండి ఎస్సీ కాలనీ వరకు మరియు కృష్ణాపురం వీరభద్ర రెడ్డి, సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రజల నమ్మకం పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి తనయుడు, యువ నాయకుడు కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడుతున్న మెట్టు విశ్వనాథరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథ్ రెడ్డికి మాట్లాడుతూ ఆయా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల బతుకులు బాగుపడతాయని తప్పకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరుతూ ఆప్యాయంగా పలకరిస్తూ నియోజకవర్గ ప్రజలు కోసం మెట్టు కుటుంబం ఎప్పటికీ సాయం చేయడంలో ముందుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నేత్ర పల్లి క్లాస్ వన్ కాంతారెడ్డి ఆర్ కొత్తపల్లి సత్తిరెడ్డి, తాళ్లకేర వీరభద్ర రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, శివ, సుధాకర్ రెడ్డి, ఈరన్న, మాజీ జెడ్పిటిసి వన్నప్ప ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, తాళక్కెర సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ పద్మ, మోహన్ రెడ్డి, బేలోడు రామాంజనేయులు ఎస్ ఎస్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, హనుమంతప్ప వన్నూరు స్వామి, గుమ్మగట్ట మాజీ సర్పంచ్ చిత్ర శేఖర, రాఘవేంద్ర రెడ్డి ఉమేష్ రెడ్డి చాకలి మల్లికార్జున కాజా హుస్సేన్, సర్పంచ్ రాజేష్, కే ఎమ్ రాజు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చంద్రబాబు రాకతో కమ్ముకున్న చీకట్లు

**బస్టాండ్ ఏరియాలో ఉదయం నుండి కరెంటు బంద్**

**చంద్రబాబు పర్యటనే కారణం అంటున్న స్థానికులు**

**స్విచ్ ఆఫ్ చేసుకున్న విద్యుత్ ఏఈ**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం బస్టాండ్ ఏరియాలో ఉదయం 9:30 గంటల నుండి ఎనిమిది గంటలైనా కరెంటు రాకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే రోజున చంద్రబాబు బస్టాండ్ పర్యటనలో భాగంగానే కరెంటు కావాలనే ఉద్దేశంతోనే మెయిన్ రోడ్ల లో కట్ చేయించారని కరెంట్ వినియోగదారులు ఆవేదన వ్యక్తపరిచారు. ఉదయం నుండి కరెంటు ఏ ఈ కి ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తడం లేదని సాయంత్రం 6 గంటల నుండి స్విచ్ ఆఫ్ చేశాడని స్థానికుల వాపోయారు. గత ఏడాది నుండి కనేకల్ మండల కేంద్రానికి లైన్మెన్ లేకపోవడం వలన సమస్యలు వస్తే ఎవరికి చెప్పాలో అర్థం కాక కరెంట్ ఏఈ చెప్పిన స్పందించక పోవడంతో తమ గోడు వినే వాడే లేరని స్థానికులు వాపోయారు ఒక్క నెల కరెంట్ బిల్లు చెల్లించక పోతానే ఫైన్ వేసే విద్యుత్ అధికారులు రెండు నెలలు బిల్లు కట్టకపోతే విద్యుత్తు లైను కట్ చేసే అధికారులు మా సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనేకల్ మండల కేంద్రానికి లైన్ మాన్ ను నియమించి విద్యుత్ సరఫరా సక్రమంగా అమలు పరచాలని స్థానికులు కోరుచున్నారు.

# టిడిపిలో చేరిన వైకాపా నేతలు



**చిలమత్తూరు,మేజర్ న్యూస్** హిందూపురం నియోజ కవర్గం చిలమత్తూరు మండలానికి చెందిన పలువురు వైకాపా సీనియర్ నేతలు హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, రిటైర్డ్ మాజీ ఐజి మొహమ్మద్ ఇక్బాల్ సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు. చిలమత్తూరు మండలం కొత్త చామలపల్లి గ్రామాలకు చెందిన గొల్ల నాగరాజు యాదవ్ గొల్ల లక్ష్మీనారాయణ యాదవ్ ల తోపాటు పలువురు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ టిడిపి కండువా వేసి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యేఅభ్యర్థి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతాయని ఏ గ్రామంలో చూసినా వైకాపా ఖాళీ అవుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం చేసిన అవినీతి దౌర్జన్యాలు భూకబ్జాలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి బేకరీ గంగాధర్, మండల కన్వీనర్ రంగారెడ్డి, అంజనప్ప, మాజీ సర్పంచ్ అశ్వత్థాప, వైస్ కన్వీనర్ రాము, నాగప్ప, ఆదినారాయణ, రాజు, వెంకటేష్ నరసిం హారెడ్డి, బర్కత్, రఫిక్, శంషాద్దీన్, బెలుష, గంగాధరప్ప భాస్కర్, పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి

**ఇస్మాయిల్, సాదత్ అలీ ఖాన్**

**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల కాలంలో రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహిస్తున్న మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు సాదత్ అలీ ఖాన్ పేర్కొ న్నారు. శుక్ర వారం మండల పరిధి లోని వంకపల్లి, చిన్న కడపలవారిపల్లి, డే గానివారిపల్లెలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమా లు వివరిస్తూ ప్రజల దగ్గరికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కదిరి నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మె ల్యే అభ్యర్థి మక్బూల్ అహమ్మద్ ను అత్య ధిక మెజార్టీతో గెలి పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీ నర్ మధుసూదన్ రెడ్డి రెడ్డి, శ్రీకంఠ రెడ్డి, కొండ మల్లి కార్జున, అశోక్ రెడ్డి, సమరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమిదే విజయం

**వచ్చే ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలు సురక్షితం**

**వచ్చే ఎన్నికల్లో కూటమి 125 స్థానాలకు పైగా విజయం సాధించబోతోంది**

**కదిరిలో కందికుంటను గెలిపించండి**

**మైనార్టీల ఆత్మీయ సమావేశంలో టిడిపి నాయకులు మహమ్మద్ ఇక్బాల్**



**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారం లోకి రావడం ఖాయ మని, చంద్రబాబు ముఖ్యమంత్రి ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత చేయూత ఇస్తారని టిడిపి నాయకులు మహ మ్మద్ ఇక్బాల్ పేర్కొ న్నారు. శుక్రవారం పట్టణంలోని షాలి మార్ ఫంక్షన్ హాల్ నందు మైనార్టీల రాజకీయ సదస్సు కార్యక్రమానికి కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ ముస్లిం మైనార్టీ నాయకులు మహ మ్మద్ ఇక్బాల్ పాల్గొ న్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన అలయన్స్ ఆధ్వర్యంలో 125 ఎమ్మెల్యే స్థానాలకు పైగా విజయ ఢం ఖా మోగించడం ఖాయ మన్నారు. రాష్ట్రంలో ని కర్నూల్ లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని కనీసం భవనాలు కూడా లేవని ఆరోపిం చారు. ఈ ఐదేళ్లలో ముస్లిం మైనార్టీలు, పేదలు తమ బిడ్డల విదేశీ చదువు కోసం అప్పులు చేసి అప్పు లు పాల య్యారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీలకు కేటాయించిన నాలుగు శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని పేర్కొనడం జరిగిందని తెలిపారు. కదిరి లాంటి ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఏం అభివృద్ధి చేశారని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. గతంలో కోడి కత్తి డ్రామా కేసు తో ఐదేళ్లపాటు కేసు విచారణకు రాకుండా, బెయిల్ మంజూరు రాకుండా చేశారని విమర్శించారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్ని వర్గాలకు అండగా ఉండడంతో పాటు ముస్లిం మైనార్టీలతో శాతం ఆప్యాయతగా అందరిలో కలిసిపోయి నాయకుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ముస్లిం మైనార్టీ సోదరులు కోరారు.





# ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని మింగేసిన జగన్

**వైసిపి పాలన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో 20 యేళ్లు వెనక్కి నెట్టింది.**

**తెలుగుదేశం పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.**

**తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ**

**హిందూపురం మేజర్ న్యూస్:** ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని మింగేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిఅని, వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో 20 యేళ్ళు వెనక్కి నెట్టారని హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం తన రెండు నామినేషన్ పత్రాలు ఆయనతో పాటు వసుందర దేవి, డిఈ.రమేష్ కుమార్, పరిమళ, ఆర్ యం యస్ షఫీ సంయుక్తంగా తాహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి అభిషేక్ కుమార్ కు అందించారు. నామినేషన్ అనంతరం నందమూరి బాలకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడారు హిందూపురానికి గొల్లపల్లి రిజర్వాయర్ నుండి త్రాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. పేదోడి ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మూసి వేయించి పేదోడి ఉసురు పోసుకున్నారని అన్నారు. కరోనా కాలంలో రోగులకు సేవలు అందించిన ఘనత తమకు దక్కిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు, రోడ్లు, మురుగు కాలువలు, కల్వర్టులు తన హయాంలో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఒక తెలుగుదేశం పార్టీకి సుభిక్ష పాలన అందించడం ఒక్క మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు.మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజల ఆశీస్సులు తెలిపాలని నందమూరి బాలకృష్ణ కోరారు. అదేవిధంగా సాయంత్రం సూగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుండి చిన్న మార్కెట్ ,ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా చౌడేశ్వరి కాలనీ వరకు రోడ్ షో కొనసాగింది.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన ,బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రోడ్ షో లో దాదాపు 20 వేల పై చిలుకు పాల్గొని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు సంఘీభావం తెలిపారు.ఆయన వెంట నందమూరి వసుందర దేవి, వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్ర, మాజీ మునిసిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, బిజేపి ఆదర్శ కుమార్, జనసెన ఉమేష్, నాగరాజు, తెలుగు దేశం పార్టీ, బిజేపి, జనసెన పార్టి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు వున్నారు.



# టిడిపి కుట్రలను తిప్పికొట్టండి

**మండల వైకాపా నాయకులు**

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని సోమ యాజుల పల్లి పంచా యతీ ఎర్రచేనుపల్లి, వద్దిరెడ్డిపల్లి గ్రామాల నందు మండ ల వైకాపా నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బుల్ తర పున ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. నాయకులు మాట్లాడు తూ రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఏమాత్రం లేని ప్రతిపక్షాల కూట మి సభ్యుల కుట్రలు, కుతంత్రాలను తిప్పి కొట్టాలని, ప్రజా పాలన నేరుగా ఇంటి గడప వద్దకే అందిస్తున్న టువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వ దించి ముఖ్యమంత్రి చేసుకోవాలని,అదే విధంగా కదిరి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీ నర్ గజ్జల రవీంద్ర రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహా గౌడ్, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, జేసిఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, సూర్యశేఖర్ రెడ్డి, మేకల నరసింహు లు,వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి హరి ప్రసాద్ రెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్.జె బావుద్దీన్, మండల ఆర్బికే చైర్మన్ వై.వి శంకర్ నాయు డు, రామాంజనే యులు రెడ్డి,వాసు, ఓబులరెడ్డి, ముజా హిద్ బాషా, ఐ ప్యాక్ ఇన్చార్జ్ జీవన్ రెడ్డి పలువురు నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రపంచ చిత్రకళ దినోత్సవ సంబరాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పట్టణంలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్ లో గల ఆదర్శ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో కోర్ట్ రోడ్ లో గల ఎన్టీఆర్ పీస్ మెమోరియల్ హాల్ నందు చిత్రకళ దినోత్సవం సందర్భంగా, చిత్రకళ ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక సర్టిఫికెట్లు చిత్రకళ ఉపాధ్యాయుడు ఎస్ వినోద్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ డిప్లమా ఇన్ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు, సభ్యులు అజయ్, భార్గవ్, కమల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మే 19న అనంతలో ఘంటసాల స్వర నీరాజనం

### అనంత ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దివంగత ప్రముఖ సంగీత గాయకుడు ఘంటసాల కు మే 19న అనంతపురం లలిత కళా పరిషత్ లో 12 గంటల పాటు 50 మంది సినీ సంగీత గాయని గాయకులు కలిసి ఘంటసాల 101 పాటలతో స్వర నీరాజనం కార్యక్రమాన్ని అనంత చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తున్నట్లు అనంత సినీ సంగీత సాంస్కృతిక సమ్మేళన కళా సంస్థ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఎనిమిది సినీ సంగీత సాంస్కృతిక సంస్థలు సంఘాల తో కూడిన కళా సంస్థ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జీవి రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. సంస్థ జిల్లా అధ్యక్షులు రామయ్య, గౌరవ అధ్యక్షులు పాలసముద్రం నాగరాజు, జిల్లా కన్వీనర్ బాల మురళీకృష్ణ మాట్లాడుతూ గాన గాంధర్వులు ఘంటసాల 101వ జయంతి సందర్భంగా ఆయనే స్వరపరిచిన 101 పాటలతో 50 మంది సినీ గాయని గాయకులతో సుర నీరాజనాన్ని అనంత చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఘంటసాల స్వరనీరాజనం ప్రచార చిత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, మహిళా కార్యదర్శి బృందా సుధాకర్, సభ్యులు డాక్టర్ సుధాకర్ బాబు, నాగిన్ ప్రసాద్, ఓబుల్ దాస్, రామంజి, శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనంత అభివృద్ధేనా లక్ష్యం

### ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

### స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బిల్లా లక్ష్మి కిరణ్ కుమార్ యాదవ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:



ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్వతంత్ర ఎం ఎల్ ఎ అభ్యర్థి గా పోటీ చేస్తున్నట్టు బిల్లా లక్ష్మి కిరణ్ కుమార్ యాదవ్ తెలిపారు. తాను సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడిని అని, ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ ఉద్యోగ నోటిఫికేషన్లు రాకపోవడం తో లైసెన్స్ సర్వేయర్ గా పనిచేస్తున్నాను అని తెలిపారు.ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేవలం డబ్బు ఉంటే నే పోటీ చేయాలనే ఆలోచన సమాజం లో ఉందని కానీ నియోజక వర్గ ప్రజల సమస్యలు తెల్సిన సామాన్యుడు కూడా పోటీ చేయగలడు అని తెలియచేయడానికి పోటీ చేస్తున్నాను అని అన్నారు. అనంతపురం అర్బన్ నియోజక ప్రజలు త్రాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్, రోడ్లు, మురుగు కాలువలు, నిరుద్యోగం, విద్యుత్, పేదలకు ఇల్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు, వ్యాపారస్తుల సమస్యలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. తనను ఎం ఎల్ ఎ గా గెలిపిస్తే ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తా అని అన్నారు. అనంతపురం అర్బన్ ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, విద్యార్థులు, నిరుద్యోగులు తనకు ఒక్క అవకాశం ఇచ్చి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## నామినేషన్ పత్రాలు దాఖలు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎన్డీఏ కూటమి తరపున ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తరపున వారి సతీమణి కందికుంట యశోదా దేవి ఓ సెట్ నామినేషన్ ను ఆర్డీవో కార్యా లయంలో శుక్రవారం ఎన్నికల అధికారి వంశీకృష్ణకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ముందస్తుగా ఓ సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న పయ్యావుల కేశవ్ తనయుడు

### ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన



విడపనకల్లు, మేజర్ న్యూస్ :
విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా "బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విక్రమ్ సింహా స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి మహాశక్తి, యువగళం, అన్నదాత, పూర్ రిచ్, ఇంటింటికీ నీరు, బీసీలకు రక్షణ చట్టం చేపట్టబోయే పథకాల గురించి వివరిస్తూ రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుచేసే కరపత్రాలను పంపిణీ చేస్తూ మా నాన్న పయ్యావుల కేశవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.